నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | శనివారం 25-4-2020 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-20 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :26 | సంచిక: 234 | పేజీలు: 4 | వెల: రూ.1/-

అసెంబ్లీ ఉద్యోగులకు పండ్లు పంపిణీ

హైదరాబాద్, ఏప్రిల్ 24:అసెంబ్లీ ఉద్యోగులు, మీడియా మిత్రులకు సి విటమిన్ కలిగిన బత్తాయి పండ్లను శాసన మండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి అందజేశారు. కరోన మహమ్మరిని నిర్మూలించడానికి సి విటమిన్ ఎక్కువగా ఉన్న బత్తాయి, నిమ్మ పండ్లను ఎక్కువగా తినాలి అని ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు నల్గొండ జిల్లాలో తానే స్వయంగా బత్తాయి పండ్లను అసెంబ్లీ ఉద్యోగులు, మీడియా మిత్రులకు అందజేశారు.కరోన కారణంగా బత్తాయి పండ్లను ప్యాకింగ్ చేసి హైదరాబాద్ పంపడానికి వర్కర్లు ఎవరు అందుబాటులో లేకపోవడంతో తానే స్వయంగా ప్యాకింగ్ చేసి ఈ రోజు ఉదయం పోలీస్ పర్మిషన్ ఉన్న వెహికల్ లో అసెంబ్లీ కి పంపించారు. తన చేతుల మీదుగా పంపిణీ చేయాలి అనుకున్న నల్గొండ లో బిజీగా ఉండటం వలన అసెంబ్లీ సెక్రటరీ నర్సింహ చార్యులు సహకారం తీసుకొని సెక్రటరీ, టీఆర్ఎస్ ఎల్పీ రమేష్ రెడ్డి చేతుల మీదుగా అసెంబ్లీ స్టాఫ్ మీడియా మిత్రులకు బత్తాయి పండ్లు పంపిణీ చేయించారు. కరోన నివారణ కొరకు ప్రజలు సంపూర్ణంగా లాక్ డౌన్ ని పాటిస్తూ ప్రభుత్వానికి సహకరించాలి అన్నారు. వ్యాధి నిరోధక శక్తి పెరగడం కొరకు సి విటమిన్ ఎక్కువగా ఉండే బత్తాయి, నిమ్మ పండ్లను తినాలి అని సూచించారు. పంపిణీ కార్యక్రమం ముగిసిన తర్వాత అసెంబ్లీ సెక్రటరీ మీడియాతో మాట్లాడుతూ శాసన మండలి చైర్మన్ తమ స్టాఫ్, మీడియా ప్రతినిధుల ఆరోగ్యం కొరకు బత్తాయి పండ్లను పంపిణీ చేసారని అన్నారు.

అమెరికాలో ఆగని మరణ మృదంగం

50వేలు దాటిని మరణాల సంఖ్య

కఠిన చర్యలు తప్పవని అంటున్న ట్రంప్

వాషింగ్టన్,ఏప్రిల్24(ఆర్ఎన్ఎ): అమెరికాలో కరోనా వైరస్ మృతుల సంఖ్య 50వేలు దాటింది. వైరస్ వల్ల ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో జనం అమెరికాలోనే మరణించారు. మరణాల సంఖ్యలో ఇప్పుడా దేశం అన్ని దేశాలను మించి ప ఓయింది. ఆ దేశంలో వైరస్ సంక్రమించిన వారి సంఖ్య 8,91,627, ఇక వైరస్ నుంచి కోలుకున్నవారి సంఖ్య 82268గా ఉన్నది. కరోనా వల్ల అమెరికాలో మృతిచెందిన వారి సంఖ్య 50,442గా రికార్డు అయ్యింది. అయితే కొన్ని రాష్ట్రాలపై అధ్యక్షుడు ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లాక్‌డౌన్ ఎత్తివేయాలని నిరసన చేస్తున్న ఆందోళనకారులకు తొలుత అండగా నిలిచినా.. ఆ తర్వాత ట్రంప్ తన మాట మార్చారు. కఠిన ఆంక్షలను ఇంకా అమలు చేయాలని ఆయన ఆయా రాష్ట్రాలకు సూచించారు.

మరో వైపు ఇవాళ అమెరికా సర్కార్.. 484 బిలియన్ల డాలర్ల ఉద్దీపన ప్యాకేజీకి ఆమోదం తెలిపింది. చిన్న పరిశ్రమలకు, వైరస్ పరీక్షలకు ఆ నిధులను కేటాయిస్తారు. మహమ్మారి ప్రబలుతున్న సమయంలో.. ట్రంప్ ప్రభుత్వం నాలుగోసారి రిలీఫ్ ప్యాకేజీని ప్రకటించింది. దేశంలో నిరుద్యోగం కూడా హెచ్చు స్థాయికి చేరుకున్నది. సుమారు 27 మిలియన్ల మంది నిరుద్యోగ భృతి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఇది దేశ వర్క్‌ఫోర్స్‌లో 15 శాతం అని అధికారులు చెబుతున్నారు. అమెరికాలో ఈ వారం ప్రారంభంలో తగ్గినట్లే తగ్గిన కరోనా మరణాలు మళ్లీ పెరుగుతున్నాయి. గురువారం మరో 2,416 మంది వైరసతో చనిపోయారు. దీంతో వరుసగా మూడో రోజూ 2 వేల మంది పైనే ప్రాణాలు కోల్పోయినట్లైంది. అయితే, ఒక్కో రాష్ట్రం క్రమంగా కోలుకుంటోందని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. కరోనా రూపంలో అమెరికాపై దాడి జరిగిందని తీవ్ర వ్యాఖ్య చేశారు. భారీ ఉద్దీపన పథకం నేపథ్యంలో రుణభారం పెరిగిపోతుండటంపై మనం దాడికి గురయ్యామన్నారు. మరోవైపు అమెరికాలోకి వలసలను 60 రోజుల పాటు నిలిపివేస్తూ జారీచేసిన ఉత్తర్వులపై ట్రంప్ సంతకం చేశారు. అమెరికన్లు కోల్పోయిన ఉద్యోగాలు వలసదారులతో భర్తీ కావడం సరికాదని అన్నారు. ఇకపోతే బీమా లేని కరోనా రోగులకు చికిత్స చేసే ఆస్పత్రులు, వైద్యులు.. బిల్లులను ప్రభుత్వానికి నేరుగా పంపేలా అమెరికా ప్రత్యేక పథకం తీసుకురానుంది. న్యూయార్క్ నగరంలో కరోనా బాధితుల్లో 20 శాతం మంది మృతిచెందగా,వీరిలో 88 శాతం వెంటిలేటర్ పైన ఉన్నవారేనని ఓ అధ్యయనం పేర్కొంది. అమెరికాలోని కాలిఫోర్నియాలో ఫిబ్రవరి 6న శాన్‌జోస్‌కు చెందిన మహిళ పాట్రిసియా డౌడ్, 17వ తేదీన ఓ పురుషుడి మరణానికి కరోనానే కారణమని తేలడం కలకలం రేపుతోంది. వైరస్‌తో తొలి మరణం ఫిబ్రవరి 26న వాషింగ్టన్‌లో నమోదైందని అమెరికా ప్రకటించింది. అయితే, పరీక్ష సామగ్రి సరిపడా లేకపోవడం, ఫెడరల్ ప్రభుత్వం మార్గదర్శకాలు కొరవడటంతో కాలిఫోర్నియా మరణాలు లెక్కలోకి రాలేదు. ఈ నేపథ్యంలో అమెరికాలో కరోనా ఒకే సమయంలో రెండు ప్రాంతాల్లో విస్తరించిందా? అనే అనుమానాలు కలుగుతున్నాయి. న్యూయార్క్‌లో రెండ్లు పిల్లలకు కరోనా పాజిటివ్ తేలింది. అమెరికాలో పెంపుడు జంతువులకు కొవిడ్ సోకిన ఘటన ఇదే మొదటిది.

సిద్దిపేట జిల్లాలో దారుణ హత్య

రౌడీషీటర్ ఎల్లంగౌడ్ తలనరికివేత

ఘటనస్థలంలో పోలీసులు దర్యాప్తు

సిద్దిపేట,ఏప్రిల్24(ఆర్ఎన్ఎ): జిల్లాలో రౌడీషీటర్ ఎల్లంగౌడ్ దారుణ హత్యకు గురయ్యాడు. చిన్నకోడూర్ మండలం రామంచ శివారులో ఎల్లంగౌడ్‌ను కొందరు వ్యక్తులు కిరాతకంగా హతమార్చారు. అతడి తలను చేయిన నరికి వేరు చేసి దరఉణంగా హత్యచేశారు. అనంతరం నిందితులు పోలీసులకు లొంగిపోయారు. ఎల్లంగౌడ్ పై పలు కేసులు ఉన్నాయి. గతంలో శామీర్‌పేట వద్ద పోలీసులపై కాల్పులు, కానిస్టేబుల్‌ను హత్యకు సంబంధించిన కేసులో ఎల్లంగౌడ్ ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. సమాచారం అందిన వెంటనే సిద్ధిపేట సీపీ జోయల్ డేవిస్ ఘటనా స్థలానికి చేరుకుని హత్య ఘటనను పరిశీలించారు.

క్లూస్ టీమ్ ద్వారా ఆధారాలు సేకరిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిద్ధిపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు. మరోవైపు హత్యకు పాల్పడిన నిందితులు సిద్ధిపేట పోలీసులకు లొంగిఎ యారు.

తలను, కుడి చేతిని నరికి మొండెం నుంచి వేరు చేశారు. స్థానికులు అందించిన సమాచారం మేరకు పోలీసులు ఘటనాస్థలికి చేరుకున్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు.. ఆ పరిసరాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. మృతుడిని సిద్దిపేట మండలం ఇమామ్‌బాద్‌కు చెందిన అంబటి ఎల్లంగౌడ్‌గా పోలీసులు గుర్తించారు. ఎల్లంగౌడ్ పలు కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. ఎల్లంగౌడ్ హత్యకు పాతకక్షలే కారణమని పోలీసులు భావిస్తున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సిద్దిపేట మండలం తడకపల్లికి చెందిన ఓ వ్యక్తి.. ఎల్లంగౌడ్‌ను హత్య చేసినట్లు తెలుస్తోంది.

కరోనా గొప్ప గుణపాఠం నేర్పింది

పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని న్యూఢిల్లీలోని తన నివాసం నుంచి సర్పంచ్‌లతో వీడియో కానఫరెన్స్‌లో మాట్లాడిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,ఏప్రిల్24(ఆర్ఎన్ఎ): ప్రతి ఒక్కరూ ఆత్మస్థయిర్యంతో ఉండగలిగేలా కరోనా గొప్ప గుణపాఠం నేర్పిందని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. గ్రామాల్లో సుపరిపాలన అందించేందుకు పంచాయతీరాజ్‌శాఖ ఎంతో కృషి చేస్తోందని, పంచాయతీ వ్యవస్థ ఎంత బలపడితే ప్రజాస్వామ్యం అంత బలపడుతుందని ప్రధాని పేర్కొన్నారు. పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా దేశ వ్యాప్తంగా ఎంపిక చేసిన సర్పంచు లతో ప్రధాని వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. కరోనా కట్టడికి తీసుకుంటున్న చర్యలను సర్పంచులను అడిగి తెలుసుకున్నారు. కరోనా నివారణకు కృషిచేస్తున్న సర్పంచులందరికీ ప్రధాని ధన్యవాదాలు తెలిపారు. మెరుగైన సేవలతో పురస్కారాలు పొందిన సర్పంచులను అభినందిం చారు. ఏటా మెరుగైన పనితీరు కనబర్చిన గ్రామపంచాయతీలకు పురస్కారాలు అందిస్తామని ఈ సందర్భంగా ప్రధాని ప్రకటించారు. కరోనా సంక్షోభ సమయంలో పేదలకు సరిపడా ఆహారధాన్యాలు అందుబాటులో ఉంచాలని సర్పంచులకు సూచించారు. విద్యుత్, రహదారులు, పారిశుద్ధ్యం మెరుగు కోసం చర్యలు చేపట్టాలన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా లక్షా 25 వేల పంచాయతీల్లో బ్రాండ్ బ్యాండ్ సేవలు అందుతున్నాయని ప్రధాని తెలిపారు. కరోనా మహమ్మారి మనకు గొప్ప గుణపాఠం నేర్పిందని, కష్టం సమయంలో ఆత్మస్థైర్యంతో ఉండటం ఎలాగో ప్రతి ఒక్కరికీ తెలిసొచ్చేలా చేసిందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజలంతా ఇండ్లలోనే ఉండి కరోనా మహమ్మారిని తరిమికొట్టాలని ప్రధాని పిలుపునిచ్చారు. కరోనాపై గ్రామ ప్రజల్లో మరింత అవగాహన, చైతన్యం కల్పించాలని సర్పంచుకులకు సూచించారు. ఈ సందర్భంగా ఈ-గ్రామస్వరాజ్ పోర్టల్, మొబైల్ యాప్‌ను ప్రధాని ప్రారంభించారు. అలాగే కరోనా కట్టడికి ప్రజల్లో అవగాహన కల్పించడంపై చర్చించారు. కరోనాపై ప్రజలకు మరింత అవగాహన, చైతన్యం కలిగించాలని సూచించారు. కరోనా వైరస్ ఎన్నో పాఠాలు నేర్పిందని మోదీ చెప్పారు. కరోనా సంక్షోభ సమయంలో అందరూ ఆత్మనిర్భరంతో ఉండాలన్నారు. ప్రజలంతా ఇళ్లలోనే ఉండి కరోనాను తరిమికొట్టాలని మోదీ పిలుపు నిచ్చారు. పంచాయతీ వ్యవస్థ బలఎడితేనే ప్రజాస్వామ్యం బలపడుతుందన్నారు. ప్రస్తుతం లక్షా 25 వేల పంచాయతీల్లో బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందిస్తున్నట్లు ప్రధాని తెలిపారు. కరోనా వేళ గ్రామీణ ప్రాంతాల ప్రజలు పట్టణ వాసులకు పాఠాలు నేర్పారని మోదీ అన్నారు. కరోనా గురించి ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ సామాజిక దూరం పాటిస్తూ గ్రామీణులు ఆదర్శంగా నిలిచారని ప్రధాని కొనియాడారు.

కరోనాతో పండ్లవ్యాపారి మృతి

300 దుకాణాలు మూసివేత

అనుచరులకు క్వారంటైన్

న్యూఢిల్లీ,ఏప్రిల్24(ఆర్ఎన్ఎ): దేశ రాజధాని ఢిల్లీలోని అజాద్‌పూర్ మండీలో పండ్లు, కూరగాయల వ్యాపారం చేస్తున్న 57 ఏళ్ల వ్యక్తి కరోనా వైరస్‌తో మృతి చెందాడు. దీంతో అప్రమత్తమైన ఢిల్లీ పోలీసులు అజాద్‌పూర్ మండీలోని 300 దుకాణాలను మూసివేయించారు. కరోనాతో చనిపోయిన వ్యక్తిని కలిసిన 17 మందికి కరోనా పరీక్షలు నిర్వహించనున్నారు. ఇందులో ఒకరు వ్యాపారి మేనల్లుడు కాగా, మిగతా వారు అతని వద్ద పని చేస్తున్న కూలీలు. ఏప్రిల్ 14న వ్యాపారి రక్త నమూనాలను సేకరించారు. ఈ నెల 21న ఆయన కరోనాతో చనిపోయాడు. అజాద్‌పూర్ మండీలోని సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. ఇక ఆసియాలోనే అజాద్‌పూర్ మండీ అతిపెద్ద హోల్‌సేల్ మార్కెట్. ఈ మార్కెట్లో ఎక్కువగా పండ్లు, కూరగాయల వ్యాపారం జరుగుతుంది. అయితే లాక్‌డౌన్ కారణంగా ఈ మండీని మూసివేసినప్పటికి.. వ్యాపారుల విజ్ఞప్తి మేరకు ఇటీవలే మండీని తెరిచారు. ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు వ్యాపారులకు, రాత్రి 10 నుంచి ఉదయం 6 గంటల వరకు పండ్లు, కూరగాయాలు తీసుకువచ్చే ట్రక్కులను అనుమతి ఇచ్చారు.

పాడె మోసిన పోలీసులు

కరోనా మహమ్మారి కట్టడి కోసం దేశవ్యాప్తంగా లాక్‌డౌన్ కొనసాగుతున్నది. ఈ లాక్‌డౌన్ ఒక్కో కుటుంబాన్ని ఒక్కో రీతిలో ప్రభావితం చేస్తున్నది. గోరఖ్‌పూర్‌లోని ఒక కుటుంబాన్ని కూడా లాక్‌డౌన్ మానసిక క్షోభకు గురిచేసింది. ఢిల్లీలోని ఓ ఆస్పత్రిలో అనారోగ్యంతో మరణించిన తన భర్తకు అంతిమ సంస్కారం చేసే మార్గం లేక ఓ అభాగ్యురాలు అల్లాడింది. ఈ నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు మానవత్వం చాటుకున్నారు. మృతుడి భార్య విన్నపం మేరకు అతనికి అంతిమ సంస్కారాలు చేసి తమ ఔదార్యం చాటుకున్నారు. ఈ నెల 13న గోరఖ్‌పూర్ నగరానికి చెందిన ఓ వ్యక్తి అనారోగ్యంతో ఢిల్లీలోని ఓ ఆస్పత్రిలో మరణించాడు. అయితే లాక్‌డౌన్ కారణంగా గోరఖ్‌పూర్‌లోని అతని కుటుంబసభ్యులకు ఢిల్లీకి వచ్చే మార్గం లేదు. ఢిల్లీ నుంచి మృతదేహాన్ని గోరఖ్‌పూర్‌కు తరలించే అవకాశమూ లేదు. దీంతో మృతదేహం 10 రోజులుగా మార్చురీలోనే ఉండిపోయింది. దీంతో మృతుడి భార్య విన్నవం మేరకు ఢిల్లీ పోలీసులు మృతదేహాన్ని శ్మశాన వాటికకు మోసుకెళ్లి సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు జరిపారు. అతని కుటుంబ క్షోభను తీర్చారు.

మైనర్ బాలికపై సామూహిక అత్యాచారం

హైదరాబాద్,ఏప్రిల్24(ఆర్ఎన్ఎ): లాక్‌డౌన్ వేళ జనం అంతా ఇళ్లకే పరిమితం అయినా దుండుగుల మాత్రం తమ దుశ్చర్లను వదలడం లేదు. దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధి సూరారం కాలనీ ప్రాంతానికి చెందిన 13 ఏళ్ల మైనర్ బాలికపై ముగ్గురు యువకులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. రెండు రోజులపాటు బాలికపై నిందితులు అత్యాచారం చేశారు. నిన్న రాత్రి సమయంలో వేరొక ఫోన్ నుంచి కుటుంబ సభ్యులకు బాలిక సమాచారం అందించింది. దీంతో బాలిక తల్లిదండ్రులు దుండిగల్ పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. బాలిక చేసిన ఫోన్ నెంబర్ ఆధారంగా ట్రేస్ చేసి పోలీసులు బాలికను రక్షించారు. అనంతరం బాలికను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

కరోనా ఫ్రీ జిల్లాగా పుల్వామా

శ్రీనగర్,ఏప్రిల్24(ఆర్ఎన్ఎ): కశ్మీర్ లోయలో పుల్వామా తొలి కరోనా ఫ్రీ జిల్లాగా నిలిచింది. దక్షిణ కశ్మీర్ లోని పుల్వామాలో ఖైగం, చండ్‌పొరా గ్రామాల్లో 3 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. పాజిటివ్ గా తేలిన ముగ్గురు వ్యక్తులు స్కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తిరిగి కోలుకున్నారు. మరోసారి పరీక్షలు నిర్వహించగా వారికి నెగిటివ్ వచ్చిందని హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ జమీల్ తెలిపారు. దీంతో కరోనా కేసులు లేని జిల్లాగా పుల్వామా నిలిచింది. ఈ మేరకు జిల్లా యంత్రాంగం ఓ ప్రకటన వెలువరించింది. మార్చి 10న తొలి కరోనా పాజిటివ్ కేసు నమోదుకాగా..ఏప్రిల్ లో 2 కేసులు నమోదయ్యాయి. అప్పటినుంచి కొత్త కేసులు రిజిస్టర్ కాలేదు.

అన్నపూర్ణ సెంటర్లను సందర్శించిన సీఎస్

హైదరాబాద్, ఏప్రిల్24: తెలంగాణ రాష్ట్రంలో ఎవరు ఆకలితో ఉండకూడదన్న ముఖ్యమంత్రి శ్రీ కె.చంద్రశేఖర్ రావు ఆదేశాల మేరకు 300 అన్నపూర్ణ సెంటర్ల ద్వారా దాదాపు 2 లక్షల మందికి ప్రతి రోజు ఉదయం సాయంత్రం భోజనాన్ని అందిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ సోమేశ్ కుమార్ తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి శ్రీ అర్వింద్ కుమార్ , జి.హెచ్.యం.సి కమిషనర్ శ్రీ లోకేష్ కుమార్ తో కలసి టోలిచౌకి లోని అన్నపూర్ణ కేంద్రాన్ని సందర్శించారు.

ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ జీహెచ్ఎంసీ, 9 మున్సిపల్ కార్పొరేషన్లలో 300 అన్నపూర్ణ కేంద్రాల ద్వారా భోజనాన్ని అందిస్తున్నమని మరో 50 కేంద్రాలను పెంచడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఉదయం 10.30 నుండి గంటన్నర పాటు, సాయంత్రం 5 గంటలకు మరోకసారి భోజనాన్ని అందించేలా వేళలు మార్చామని తెలిపారు. ప్రతి రోజు దాదాపు 2 లక్షల మందికి భోజనం అందించేలా చర్యలు తీసుకున్నామన్నారు. అవసరమైతే ఇంకా ఎక్కువ సెంటర్లు పెంచటానికి సిద్ధంగా ఉన్నామన్నామని పేర్కొన్నారు.

ప్రతి నర్కిల్ లో ఒక ప్రత్యేక వాహాన్నాన్ని సిద్ధంగా రేడిమేడ్ కుకుడ్ పుడ్ ను అవసరం ఉన్న చోటకు వెంటనే అందిచేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఎక్కడైన భోజనం అవసరం ఉంటే జీహెచ్ఎంసీ కాల్ సెంటర్ నెం.211 11111 కాల్ చేయాలని కోరారు. జీహెచ్ఎంసీ, ఆప్ ద్వారా కూడా ఆహారాన్ని కోరవచ్చని పేర్కొన్నారు. అవసరం ఉన్న ప్రతి ఒక్కరికి భోజనం అందించే విషయమై మున్సిపల్ ముఖ్యకార్యదర్శి శ్రీ అర్వింద్ కుమార్ , జి.హెచ్.యం.సి కమిషనర్ లోకేష్ కుమార్ లతో ప్రతి రోజు సమీక్షిస్తున్నామని తెలిపారు. భోజనం విషయమై ప్రభుత్వానికి తగు సహకారం అందించాలని అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని సీఎస్ కోరారు. ఎక్కడైన సమస్య ఉంటే వెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని అన్నారు. అన్నపూర్ణ క్యాంటిన్ ద్వారా భోజనం అందిస్తున్న తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

చరిత్రలో నేటినిజం

కం॥ కోమలులై చెలగెడి...గజ
గామినులను మించునట్టి గ్రామరుఆోదన
ప్రేమ డిఆోమనజట్టుకు
క్షేమంతరుదై నిలచె సచిన్ టెన్‌డూల్కర్!!

(ఏప్రిల్ 24 సచిన్ టెండూల్కర్ జననం)

-రాధశ్రీ
సెల్: 9494481210

వేడివాతావరణంలో వైరస్ బలహీనపడుతుంది

-అమెరికా పరిశోధకుల వెల్లడి

వాషింగ్టన్,ఏప్రిల్24(ఆర్ఎన్ఎ): సూర్యరశ్మీ, వేడి, అధిక తేమ వల్ల కరోనా వైరస్ త్వరగా బలహీన పడుతుందని అమెరికా దేశ ప్రభుత్వ పరిశోధకులు తాజాగా వెల్లడించారు. వేసవి కాలంలో కరోనా మహమ్మారి తక్కువగా ప్రబలుతుందని యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్ లాండ్ సెక్యూరిటీ సైన్స్ అండ్ టెక్నాలజీ యాక్టింగ్ హెడ్ విలియం బ్రయాన్ చెప్పారు. సూర్యకాంతి పడినపుడు కరోనా వైరస్ వేగంగా చనిపోతుందని విలియం బ్రయాన్ వైట్ హౌస్ మీడియా సమావేశంలో చెప్పారు. సాధారణంగా వెచ్చని వాతావరణంలో అంటువ్యాధులు తక్కువగా ప్రబలుతాయని తమ పరిశోధనల్లో తేలిదందని యూఎస్ అధికారులు చెప్పారు. అధిక తేమతో ఉన్న వాతావరణంలో కరోనా వైరస్ ఆరుగంటలకు పోతుందని, అధిక తేమ, సూర్యరశ్మి ఉన్నపుడు వైరస్ జీవితం రెండునిమిషాలకు పడిపోయిందని బ్రయాన్ వివరించారు. చీకటి గదిలో దగ్గు, తుమ్ముల వల్ల వైరస్ వ్యాపిస్తుందని, సూర్యరశ్మి వల్ల ఆ వైరస్ 90 సెకండ్లలోనే సగం బలాన్ని కోల్పోయిందని బ్రయాన్ పేర్కొన్నారు.

గోదావరి ఉరకలెత్తి వస్తున్న దృశ్యాన్ని వీక్షిస్తున్న మంత్రులు కెటిఆర్, హరీష్ రావులు

.రంగనాయక సాగర్‌కు నీటి విడుదల సందర్భగా పూజలు నిర్వహించిన మంత్రులు కెటిఆర్, హరీష్ రావులు. చిత్రంలో ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే రామలింగారెడ్డి కూడా ఉన్నారు.

ఎత్తయిన ప్రాంతానికి ఎగిసిపడ్డ గోదారమ్మ

సిద్దిపేట,ఏప్రిల్24(ఆర్ఎన్ఎ): కాళేశ్వర ప్రాజెక్టు మహోజ్వల ప్రస్థానంలో మరో కీలక ఘట్టం ఆవిష్కారమైంది. గోదావరి కింది నుంచి ఎగిసి పడుతూ పైకి ఎక్కింది. తెలంగాణలో ఎత్తయిన ప్రాంతాల గొంతును గోదారమ్మ తన నీటితో తడిపింది. ఈ అద్భుత ఘట్టం ఆవిష్కృతం కావడంతో సిద్దిపేట జిల్లా సరికొత్త చరిత్రను లిఖించింది. నాలుగేండ్ల క్రితం మేడిగడ్డ వద్ద వెనుకకు అడుగులు వేయడం మొదలుపెట్టిన గోదావరి.. రంగనాయకసాగర్‌లో కాలుమోపడంతో నవ్వుపదులు పూర్తిచేసుకున్నది. శ్రీరాజరాజేశ్వర జలాశయం నుంచి ఆరోదశ ఎత్తిపోతతో అన్నపూర్ణ జలాశయాన్ని చేరుకున్న గోదావరిజలాలు.. రంగనాయక సాగర్‌లోకి వచ్చేశాయి. పదిదశల ఎత్తిపోతలలో ఏడోదశ సంపూర్ణం అయింది. మొత్తంగా సిద్ధిపేట జిల్లా రైతుల కల సాకారమైంది. కోటి ఎకరాల మాగాణం అన్న నినాదాన్ని ఇప్పుడు సాకారం చేయబోతున్నది. ఇన్ని రోజులు బీడువారిన భూములకు గంగమ్మ తల్లి అడుగిడింది. సీఎం కేసీఆర్ భగీరథ ప్రయత్నం, మంత్రి హరీశ్‌రావు నిరంతర శ్రమ ఫలించాయి. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలంలోని చంద్లాపూర్ శివారులో మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు కాళేశ్వరం ప్రాజెక్టులోని ఏడోదశ రంగసాయక సాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన పంప్‌హౌస్‌ల వెట్‌రన్‌ను ప్రారంభించడంతో గంగమ్మ సిద్దిపేట జిల్లాలో అడుగు పెట్టింది. రంగనాయకసాగర్ ప్రాజెక్టుతో సిద్దిపేట నియోజకవర్గంలో 71,516 ఎకరాలకు సాగునీరు అందనుంది. రంగనాయకసాగర్ ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం మూడు టీఎంసీలు. రాజన్న సిరిసిల్లా జిల్లాలోని లక్షా 14వేల ఎకరాలకు సాగునీరు అందనుంది. దీంతో సిద్దిపేట జిల్లాలోని బీడుభూములను గోదావరి జలాలతో తడుపాలని ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన భగీరథ యజ్ఞం ఫలించింది. అసాధ్య మనుకొన్నదాన్నినుసాధ్యం చేయడంద్వారా సీఎం కేసీఆర్ తమ సాగునీటి కష్టాలను తీర్చారని రైతులు సంతోషం వ్యక్తంచేస్తు న్నారు. మంత్రి హరీశ్‌రావు కష్టం ఫలించి పొలాలన్నీ కాళేశ్వరం జలాలతో తడుస్తాయని సంబురపడుతున్నారు.

ఇక రెండు పంటలకు నీళ్లు వస్తాయని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. చందలాపూర్ శివారులో నిర్మించిన రంగనాయకసాగర్ ప్రాజెక్టులోకి నీటిని ఎత్తిపోసే కార్యక్రమాన్ని మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు ప్రారంభించారు. రిజర్వాయర్‌లో 134.5 మెగావాట్ల సామర్థ్యం కలిగిన నాలుగు మోటార్లను ఏర్పాటు చేశారు. ఒకే ఒక మోటార్ 24 గంటల్లో 0.25 టీఎంసీల నీటిని ఎత్తిపోసే సామర్థ్యంతో పనిచేస్తాయి. మూడు టీఎంసీల కెపాసిటి కలిగిన రిజర్వాయర్‌లో నాలుగు మోటార్లు మూడు రోజులు నడవగా రిజర్వాయర్ నిండుతుంది. ఇక్కడి నుంచి మల్లన్నసాగర్, మల్లన్న సాగర్ నుంచి కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టులోకి నీటిని తరలిస్తారు.

మల్లన్నసాగర్ ప్రాజెక్టు పనులు ఇంకా పూర్తి కాకపోవడంతో బైపాస్ కాలువ ద్వారా నేరుగా గజ్వేల్ నియోజకవర్గం, కొండపోచమ్మసాగర్ రిజర్వాయర్‌లోకి నీటిని పంపింగ్ చేసే ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే శ్రీరంగనాయక సాగర్‌లో దశలవారీగా మొదట ఒక టీఎంసీ నీటిని నింపి ప్రాజెక్టు కట్ట సామర్థ్యాన్ని పరిశీలిస్తారు. అన్ని సవ్యంగా ఉంటే మరో టీఎంసీ, ఆ తర్వాత ఏ సమస్య రాకపోతే పూర్తి రిజర్వాయర్ నింపుతారు. ఈ రిజర్వాయర్ ద్వారా నియోజకవర్గంలో దాదాపు 70కిపైగా చెరువులోకి నీటిని నింపేలా ఏర్పాట్లు చేశారు. ఈ ప్రాజెక్టుల్లో నీరు నింపడం ద్వారా సిద్దిపేట జిల్లాలో 70వేలు, రాజన్న సిరిసిల్ల జిల్లాలో 30వేల ఎకరాలకు సాగు నీటిని అందించనున్నారు. కార్యక్రమంలో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యేలు, సిద్దిపేట కలెక్టర్ వెంకట్రామ్‌రెడ్డి, అదనపు కలెక్టర్లు పద్మాకర్, ముజమ్మిల్‌ఖాన్, సిద్దిపేట సీపీ జోయల్‌డేవిస్ స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు. అంతకుముందు సిద్ధిపేట జిల్లాలోని రంగనాయక స్వామి దేవాలయంలో మంత్రులు హరీశ్‌రావు, కె.టీ రామారావు పూజలు నిర్వహించారు. రంగనాయక స్వామికి మంత్రులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రంగనాయక్ సాగర్‌కు చేరుకున్న గంగమ్మ తల్లి

అద్భుత ఘట్టాన్ని ఆవిష్కృతం చేసిన కాళేశ్వరం

పూజలు చేసి ప్రారంభించిన మంత్రులు కెటిఆర్,హరీష్ రావు

తరలివచ్చి సంతసం వ్యక్తం చేసిన అన్నదాతలు

ఎనుమాముల మార్కెట్‌కు భారీగా మిర్చి

మార్కెట్ బంద్‌తో బయటే క్రయవిక్రయాలు

వరంగల్,ఏప్రిల్24(ఆర్ఎన్ఎ): జిల్లాలోని ఎనుమాముల మార్కెట్ యార్డుకు భారీగా మిర్చిని రైతులు తీసుకువచ్చారు. లాక్‌డౌన్ నేపథ్యంలో మార్కెట్ బంద్ ఉన్నా గేటు బయట మిర్చి క్రయవిక్రయాలు కొనసాగుతున్నాయి. దళారులు జీరో దందాలకు తెరలేపినప్పటికీ మార్కెట్ అధికారులు పట్టించుకోని పరిస్థితి నెలకొంది. రైతులు బళ్లు, లారీల్లో భారీగా మిర్చిని తరలించారు. లాక్‌డౌన్ వేళ రోడ్లను మూసేసినా పంటను తెగనమ్ముకోవాలని రైతులు ముందుకు వచ్చారు. అయితే పోలీసులు అడ్డుకుని పరిస్థితిని అధికారులకు వివరించారు.

వేడివాతావరణంలో వైరస్ బలహీనపడుతుంది

-అమెరికా పర

ఐక్యతా స్వరగానం తెలుగు భాష ..

నేటినిజం
శనివారం 25-4-2020

మన దేశపు తరుణీమణులు విదేశీయుల నడుమ కొత్త శోభను సంతరించు కుంటున్నారు.. ప్రపంచవ్యాప్తంగా ఓ సౌందర్యలహరిలా అలరిస్తున్నారు. నిండైన చీరకట్టులో కనిపించే భారతీయ సంప్రదాయానికి ప్రతీకగా నిలిచి, మెరిసి మనదైన శైలిలో పండగల్లో భారతీయ సాంప్రదాయాన్ని సూచించే దుస్తులే ధరిస్తారు. సంప్రదాయాన్ని సూచించే దుస్తులే భారతీయ పండుగల్లో ధరిస్తారు. తెలుగు పిల్లలు పంచరంగుల చిలకలై, వసంతకోకిలలై, గానామృతం చిలుకు తుంటారు. వసపిట్టలై వేదగానాలు వల్లించుతుంటారు. తమ మాతృ భాష పట్ల ఉన్న గౌరవం తెలియజేసే విధంగా భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటే భారతీయ వేషభాషల్లో కనువిందుగా కనిపిస్తారు. స్పందించే హృదిలో సృజనాత్మకతంగా మానవశక్తిని కనబరుస్తారు. ఏ జాతికి చెందే వారు అన్నది అర్థం కాని విధంగా కలిసిపోతుంటారు. అయినా ఏ గూటి చిలుక ఆ గూటినుండే పలుకుతుంది. అదే తేటతేనె చినుకు పలుకు చైతన్యవంతమైన చైత్రగీతంలా చిలకల పలుకులై నవీన నవ్య రాగాల రామచిలుకలై పరవశించి పల్లవించే తెలుగుజాతి పిల్లలు ఎగిరే గువ్వలై, సుదూర తీరాలు తరలిపోతున్నారు. వెలిగే దివ్వెలై అన్ని దేశాల్లో జ్ఞానదీపికలై తరతరాలకు దివిటీల్లా, మానవతా విలువలను పెంచే దిశగా ప్రణాళికా విధానాలను రూపొందించి కృషి చేస్తున్నారు. కర్తవ్యాన్ని నైపుణ్యంగా నిర్వర్తించటం ధ్యేయంగా సూర్యుడిలోకి తేజాన్ని పుణికిపుచ్చుకున్న ప్రవాసాంధ్రులు భారతీయతను అపారంగా ప్రేమించే ప్రగతి ప్రతినిధులై ఏదేశమేగినా తెలుగు భాషనీ, సంస్కృతిని ఎలుగెత్తి చాటుతుంటాయి. జ్ఞాపకాల పందిరిగా అల్లుకుంటూ అందరూ అనురాగం ఆప్యాయతలను పంచుకు ంటారు. అన్ని దేశాల్లో ఆంధ్రుల ఆశయం ఊపిరి పోసుకుంటుంది. కొత్త పుంతలు తొక్కుతుంది. అదరక బెదరక తెలుగువాడి వాణి తెలుగు నాడి జీవన శైలి పలు దేశాలకు స్ఫూర్తి అవుచున్నది. ఆంధ్రుల అరచేతి రుచి, అభిరుచి, సంకేతాలైనవి. తెలుగుదేశం పురిటిగడ్డ అని తరతరాల వారసత్వంగా తెలుగుబడి ఏలుబడిగా బ్రతకనేర్చిన ప్రవాసాంధ్రులకు స్వర్గదామము. స్వేధ బిందువుల ఝరి సిరి సంపదల సిరులనగరి. సర్వ మతాల ఐక్యతా స్వరగానం తెలుగు పాట. ఆంధ్రుల లక్ష్యం అత్యున్నత ఆశయాల శిఖరాన వాడని వసంతమై విరాజిల్లుతున్నది. జాతీయ పతాక నిర్మాత పింగళి వెంకయ్య అచ్చమైన ఆంధ్రుడు అన్న విషయం భారతీయులందరికీ కాక ప్రపంచ ప్రతినిధులకు తెలుసు. అదే మన జాతి ఖ్యాతి క్రాంతి కీర్తి పతాకం. ప్రతి భారతీయ పండగల్లో అజెండా. జాతి జననిగా, జాగృతిగా, వేదికపై రెపరెపలాడుతూ వెలుగులీనుతుంది. తేజరిల్లు తెలుగు తేజం, కాంతిపుంజమై, తెలుగు కవి పింగళి భారతావనికే భాసిల్లే ఉదయ భాస్కరుడై తెలుగువాడి తెలివి తెగింపుని, గుర్తింపు జాతీయ జెండా. తెలుగు కవి విప్పారిన హృదయకవాటాల కవితావేశం శృతిలయలు చిలికే ఒకే లయ. ఒలికితే తేనె పలుకు. చిలికితే కృతి, శృతి, స్వరగతి అన్నీ ఒకటైతే తెలుగుతల్లి సంకీర్తనల లయయై అంతర్లీనంగా గానమైతే అదే అమృత గాన వర్షిణి తెలుగు సాహిత్యం. తెలుగు పిల్లల స్వరసమరం అన్ని దేశాల్లో ఆమని ఆలాపనలై అలరిస్తున్నాయి. తెలుగుతల్లి అమృత భాషగా విదేశాలలో కూడా ప్రతిధ్వనిస్తోంది. వాడని వసంతమైవ విరాజిల్లుతోంది. అడవిపూల అత్తరై అంతటా అలుముకుంటోంది. రసరమ్య మైన రాగ తరంగిణియై వీనులవిందు చేస్తోంది. విశాల విశ్వంలో మణిమాణిక్యమై, జ్ఞానానికి సూచికై, ఆరుబయట ఉన్న వెన్నెల వేదికపై సంగీత సాహిత్యాలకు ఇంపు సొంపు కలిగిస్తోంది. కట్టుబొట్టు కనికట్టులా కాకుండా అలరారిన తెలుగుదనం అనంతవాణియై వినిపిస్తోంది.

సింగపూర్‌లో మళ్లీ వెయ్యిపైనే కేసులు

న్యూఢిల్లీ,ఏప్రిల్24(ఆర్ఎన్ఎ): సింగపూర్‌లో భారత సంతతికి చెందిన నిర్మాణ కార్మికుడు(46) కరోనాతో ప్రాణాలు కోల్పోయాడు. గురువారం అక్కడ 1,037కేసులు నమోదయ్యాయి. పాకిస్థాన్‌లో 742కొత్త కేసులు రాగా, 15మంది ప్రాణాలు కోల్పోయారు. టీకాను కనుగొనడంలో ఉమ్మడిగా కదులుదామని జర్మనీ చాన్స్‌లర్ ఏంజెలా మెర్కెల్ పిలుపునిచ్చారు. యూకేలో వైరస్ బారినపడి కొత్తగా 638 చనిపోయారు. మొత్తం మృతులు 18,738 మందిలో భారతీయులు 420 మంది ఉన్నారు. ఆఫ్రికా ఖండంలో గతవారం 16వేల కేసులే ఉండగా.. ఇప్పుడవి 43 శాతం పెరిగి 26 వేలకు చేరాయి. స్పెయిన్‌లో మరో 440 మంది మృతిచెందారు. చైనాలో కొత్తగా ధ్రువీకృతమైన 27 సహా లక్షణాలు కపించని కేసులు 984కు చేరాయి.

ఫిలిప్ కహన్ (100). సరిగ్గా స్పానిష్ ఫ్లూ విజృంభిస్తున్న (1918-19) కాలంలో 1919 డిసెంబరులో కవల పిల్లల్లో ఒకడిగా పుట్టాడు. వీరిలో రెండోవాడైన శామ్యూల్ కహన్.. ఫ్లూ బారినపడి అప్పుడే ప్రాణాలు కోల్పోయాడు. బతికి బట్టకట్టిన ఫిలిప్.. రెండో ప్రపంచ యుద్ధంలో పాల్గొన్నాడు. హిరోషిమా, నాగసాకిలపై అణుబాంబు ప్రయోగం తర్వాత జరిగిన గగనతల సర్వేల్లో పాల్గొన్నాడు. అలాంటి ఫిలిప్ కరోనాతో మృతి చెందాడు. 'స్పానిష్ ఫ్లూ వంటి ఉపద్రవం మరోటి వస్తుందని.. కరోనా గురించి మాతాత ముందే ఊహించాడు' అని ఫిలిప్ మనమడు జిస్మన్ తెలిపాడు.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు షాక్

పెంచిన డిఎను రద్దు చేస్తూ కేంద్రం ప్రకటన

డిఎ పెంపును కూడా ఉపసంహరించిన ప్రభుత్వం

నిలుపుదలతో 14 వేల 510 పది కోట్ల రూపాయలు ఆదా

న్యూఢిల్లీ,ఏప్రిల్24 ఆర్ఎన్ఎ): దేశమంతా కరోనా భయంతో విలవిల్లాడుతున్న తరుణంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు భారీ షాకిచ్చారు. గతంలో ప్రకటించిన కరువు భత్యం (డీఏ)ను రద్దు చేశారు. ఈ మేరకు ప్రధాని ఇచ్చిన ఆదేశాలతో కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులు గురువారం మధ్యాహ్నం వెలువడ్డాయి. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు గతంలో పెంచిన డీఏను నిలుపుదల చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. అలాగే జులై 2021 వరకు పెంచిన డీఏ పెంపు నిలుపేశారు. 2020 జనవరి 1 నుంచి 2021 జూన్ 30 వరకు డీఏ బకాయిల చెల్లింపు కూడా ఉండదని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అప్పటి వరకు ప్రస్తుతం ఉన్న డీఏ మాత్రమే కొనసాగుతుందని తెలిపారు. ఈ నిర్ణయం ప్రభావం దేశవ్యాప్తంగా వున్న కోటీ 30 లక్షల మంది ఉద్యోగులు, పెన్షనర్లపై వుంటుందని భావిస్తున్నారు. కరువు భత్యం నిలుపుదల ద్వారా కేంద్ర ప్రభుత్వానికి 14 వేల 510 పది కోట్ల రూపాయలు ఆదా అవుతాయని అంచనా. కరోనా ప్రభావంతో దేశంలో పలువురి వేతనాల్లో కోత విధించిన దరిమిలా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతనాల్లో సైతం కోత విధిస్తారని ప్రచారం జరిగింది. అయితే, వేతనాల కోతకు మోదీ మొగ్గు చూపలేదు. కానీ, ప్రభుత్వంపై పెరుగుతున్న భారాన్ని ఎంతో కొంత తగ్గించుకునేందుకు కరువు భత్యంలో కోత మాత్రం విధించారు. అయితే, తదుపరి నిర్ణయం జరిగే దాకా ఈ నిలిపి వేసిన డీఏను చెల్లించబోరని సమాచారం. కేంద్రం నిర్ణయం వల్ల 54 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు, 65 లక్షల మంది పింఛనుదారులపై ప్రభావం పడింది. గత నెలలో పెంచిన కరువు భత్యాన్ని అమలు చేస్తే కేంద్రంపై రూ. 14,595 కోట్ల భారం పడనుంది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరువు భత్యాన్ని 17 శాతం నుంచి 21 శాతానికి పెంచుతున్నట్లు కేంద్ర కేబినెట్ గత నెలలో నిర్ణయం తీసుకున్న విషయం విదితమే. పెంచిన 4 శాతం డీఏకు కేబినెట్ ఆమోదం కూడా తెలిపింది. ప్రస్తుత పరిస్థితుల్లో కరువు భత్యం పెంపును నిలిపివేయాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. వచ్చే ఏడాది రెండో భాగం వరకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు వేతనాలు పెంచరాదని నిర్ణయించింది. కరోనా కారణంగా ప్రభుత్వ ఆదాయం పడిపోవటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు గురువారం ప్రకటించింది.

ఇండోనేషియాలో కఠినంగా లాక్‌డౌన్ అమలు

రంజాన్ సందర్భంగా ప్రయాణాలు లేకుండా ఆర్మీ పర్యవేక్షణ

న్యూఢిల్లీ,ఏప్రిల్24(ఆర్ఎన్ఎ): పటిష్ట రంజాన్ మాసం నేపథ్యంలో జనం ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వెళ్లకుండా ఇండోనేషియా ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుంది. ప్రజలు పనిచేసే ప్రాంతాల నుంచి సొంతూళ్లకు వెళ్లకుండా ప్రజారవాణాపై నిషేధం విధించింది. ఈ నిషేధాన్ని పట్టిష్టంగా అమలు చేసేందుకు 1.75 లక్షల మంది భద్రతా బలగాలను వివిధ ప్రాంతాలకు తరలించింది. రంజాన్ నేపథ్యంలో ప్రజారవాణాకు అనుమతిస్తే కరోనా మహమ్మారి మరింత వ్యాప్తి చెందే ప్రమాదం ఉన్నందున తాము ఈ నిర్ణయం తీసుకున్నామని ఇండోనేషియా సర్కారు పేర్కొన్నది. కాగా, ఇండోనేషియాలో ప్రస్తుతం పాక్షికంగా లాక్‌డౌన్ కొనసాగుతున్నది. అయితే రంజాన్ మాసం నేపథ్యంలో జనం ద్వారా కరోనా వ్యాప్తి జరుగకుండా ప్రజారవాణాపై నిషేధం విధించారు. ఈ నిషేధం ఏప్రిల్ 24 నుంచి మే 31 వరకు అమల్లో ఉంటుందని అధికారులు తెలిపారు. ప్రజల మేలు కోసమే తాను ఇంత కఠిన నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని ఇండోనేషియా ప్రధాని జోకో విడోడో టెలికాన్ఫరెన్స్ ద్వారా ప్రకటించారు. కాగా, ఇండోనేషియాలో ఇప్పటివరకు 7,775 మంది కరోనా బారినపడ్డారు. మరో 647 మంది మృతిచెందారు.

ఆపన్నులకు మంత్రి హరీష్ రావు అండ

-లాక్‌డౌన్ ఎత్తేశాక ఇళ్లకు పంపిస్తానని హామీ

సిద్దిపేట,ఏప్రిల్23(ఆర్ఎన్ఎ): ప్రపంచ, దేశ చరిత్రలో మనకు తెలిసినప్పటి నుంచి ఇలా అన్నీ మూతపడడం చూడడం లేదని మంత్రి హరీష్‌రావు అన్నారు. గుడులు, మసీదులు, చర్చిలు మూతపడటం ఎప్పుడూ చూడలేదన్నారు. ఒక ప్రత్యేకమైన పరిస్థితి వచ్చింది కనుక మనమందరం సంయమనంతో ఉండాలన్నారు. కరోనా కట్టడికి లాక్‌డౌన్ పాటించాలన్నారు. గజ్వెల్ ఐఓసీ కార్యాలయంలో పీజేఎస్ పౌలు ఫౌండేషన్ ఆధ్వర్యంలో 100 మంది క్రిష్టయన్ పాస్టర్లకు 25కేజీల బియ్యం నిత్యావసర సరుకులను మంత్రి హరీష్‌రావు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి పాల్గొన్నారు. ఈ సందర్భంగాహరీష్‌రావు మాట్లాడుతూ.. ప్రజల్లో ఆశ వర్కర్లకు, ఏఎన్ఎంలు, ఆరోగ్య కార్యకర్తలు, పోలీసులు, డాక్టర్లు, పారిశుధ్య కార్మికులకు అపారమైన గౌరవం ఉందన్నారు. కరోనా పూర్తిగా తగ్గేంత వరకూ మనమంతా ఓపికతో ఉండి.. ప్రభుత్వ సూచనలను పాటిద్దామని హరీష్‌రావు పేర్కొన్నారు. ఇకపోతే జిల్లా ఏరియా ఆసుపత్రిలో మంత్రి హరీష్‌రావు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆసుపత్రిలో వైద్య చికిత్స పొందుతున్న రాష్ట్రేతర వలస కుటుంబీకులను హరీష్‌రావు పరామర్శించారు. రాష్ట్రేతరులకు కూడా నిత్యావసర వస్తువులు, నగదు అందిస్తామన్నారు. 'లాక్‌డౌన్ పూర్తయ్యాక.. నా వాహనం ఇచ్చి మిమ్మల్ని మధ్యప్రదేశ్ పంపిస్తా.. అప్పటిదాకా మీకు అన్నం పెట్టి జీవనోపాధి కల్పిస్తా' అని హరీష్‌రావు హామీ ఇచ్చారు.

ఇప్పట్లో సంక్షోభం సమిసిపోయేలా లేదు

హైదరాబాద్, ఏప్రిల్ 24:లాక్‌డౌన్ తరవాత వెంటనే ప్రపంచమంతా బయటకు వస్తుందని..మామూలుగానే ఎవరి పనులు వారు చేసుకుంటారన్న నమ్మకం లేదు. ప్రజలు ఇళ్లను వీడి బయటకు స్వేచ్ఛగా వచ్చే పరిస్థితులు ఓ ఏడాది వరకు ఉండకపోవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అలాగే కలివిడిగా కూడా తిరిగే చాన్స్ ఉండబోదు. సామాజిక దూరం పాటించడం, మాస్కులు ధరించడం, శానిటైజర్లు వాడడం తప్పకపోవచ్చు. అందువల్ల ఈ పరిస్థితులకు అనుగుణంగా ప్రతి దేశం కూడా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి. ఇకపోతే అమెరికాలో వసలజీవు లపై వేటు వేసినందున ఆ దారిలోనే మిగతా దేశాలు కూడా ముందుకు వచ్చే ప్రమాదం లేకపోలేదు. మనం స్వేచ్ఛగా అమెరికా తదితర దేశాలకు ఇక ఓ రెండేళ్ల వరకు వెళ్లే అవకాపం లేకపోవచ్చు. అలాగే ఉన్నత చదువుల, ఉద్యోగాలపై అమెరికా,ఆస్ట్రేలియా, బ్రిటన్, తదితర యూరప్ దేశాలపై ఆధారపడ్డా లాభం లేక పోవచ్చు. కరోనా వైరస్ మహమ్మారి కారణంగా ప్రపంచ దేశాల ఆర్థిక పరిస్థితి ఇప్పటికే తలకిందులైంది. అవి ఎప్పుడు కోలుకుంటాయో ఇప్పుడే చెప్పలేం. ఆర్థికవేత్తలు రకరకాల అభిప్రాయాలు, అంచనాలు వెలువరిస్తున్నప్పటికీ వాస్తవంలో ఏమి జరుగుతుందన్నదీ ఇప్పుడే చెప్పలేమని విశ్లేషిస్తున్నారు. వైరస్ నివారణకు వివిధ దేశాలు తీసుకుంటున్న చర్యల వల్ల ఉత్పత్తి కుంటుపడి, ఆర్థిక లావాదేవీలు నిలిచి పోయాయి. అమెరికా తదితర దేశాలే అతలాకుతలం అవుతున్నాయి. ఇకపోతే భారత్ లాంటి దేశాల్లో అంతులేని నిరుద్యోగం దిశగా పరిస్థితులు వెళుతున్నాయన్న భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. మొత్తంమీద కరోనాకు ముందు? కరోనాకు తర్వాత అనే పరిస్థితులు ఇప్పుడిప్పుడే ఏర్పడవు. ప్రపంచ ఆరోగ్యసంస్థ హెచ్చరికలు చూస్తుంటే ఈ వైరస్ ఇప్పుడిప్పుడే వదిలి వెళ్లేలా లేదు. అలాగని ఎంతకాలం దానిని భరించాలో కూడా చెప్పలేం. దాని పీచమణిచే వ్యాక్సిన్ వస్తే తప్ప మనం ఊపిరి పీల్చుకోవడానికి లేదు. నిరుద్యోగం, ఆర్థిక మాంద్యం మరింత తీవ్రంగా ఉంటుందన్న దాంట్లో మాత్రం ఎలాంటి సందేహాలు అక్కర్లేదు. ఐరోపా దేశాలతోపాటు ఇతర పశ్చిమ దేశాలు ఆర్థిక మాంద్యం నుంచి బయటపడటానికై భారీ ఎత్తున ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులను చేపట్టబోతున్నట్లు సమాచారం. ఇప్పుడు భారత్ కూడా అదే కోవలో నడవాలి. అన్నింటికి మించి మనం టెస్ట్ కిట్లను రూపొందించుకోవాలి. వైరాలజీ ల్యాబ్లు పెంచాలి. మాస్కులను సొంతంగా తయారు చేసుకోవాలి. కరోనా ఎఫెక్ట్‌తో ఏమేమి దిగుమతి చేసుకోవాల్సి వస్తుందో గమనించి మనమంతా ఆ రంగాలపై దృష్టి సారించాలి. మనం వాటిని ఉత్పత్తి చేసుకునేలా స్వయం సమృద్ధి సాధించుకోవాలి. నీటి ప్రాజెక్టుల నిర్మాణం, జాతీయ రహదారులతో ప్రతి మారుమూల ప్రాంతానికి రోడ్డు సౌకర్యం కల్పించడం వంటి చర్యలతో ఉపాధి పనులు కల్పించాలి. శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నట్టే కరోనా మహమ్మారి ఇప్పట్లో తగ్గకపోయినా మళ్లీ విజృంభిస్తున్న తీరు యావత్ ప్రపంచం కుదేలవుతుంది. ఈ పరిస్థితుల్లో ఐరోపా దేశాలతోపాటు పశ్చిమ దేశాలు ఆర్థిక మాంద్యం నుంచి బయటపడటానికి ఏ వ్యూహం అనుసరిస్తాయో చూడాలి. ప్రస్తుతానికి తమతమ దేశాలలో నిరుద్యోగం ప్రబలకుండా ప్రైవేట్ కంపెనీలలో పనిచేస్తున్న ఉద్యోగులకు కూడా ప్రభుత్వాలే రెండు నెలల జీతాలు చెల్లించాలని నిర్ణయించాయి. కంపెనీలను ఆర్థికంగా ఆదుకోవడానికై ఆరు సంవత్సరాల తర్వాత చెల్లించే విధంగా 0.5 శాతం వడ్డీకే విరివిగా రుణాలు అందజేస్తామని ప్రకటించాయి. కరోనా ప్రభావం దీర్ఘకాలం ఉంటే ఇంకేమి ఉద్దీపన ప్యాకేజీలు ప్రకటిస్తాయో తెలియదు. ఈ స్థాయిలో మన దేశం ఆ మేరకు చేసేలా చూడాలి. బ్యాంకుల వడ్డీలు తగ్గించి ప్రతి ఒక్కరూ చిన్నాచితకా పనులు చేసుకునేలా, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీ అభివృద్ధి చెందేలా ప్రణాళి తయారు చేసుకోవాలి. కుటీర పరిశ్రమలను ప్రోత్సహించి, దిగుమతులను పూర్తిగా నిరోధిం చేలా తయారు కావాలి. అప్పుడే ఆర్థికమందగమనం నుంచి బయటఎ డగలం. ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయంతో పాటు, అనేక వస్తూత్పత్తి రంగాలకు కి అనుసంధానం చేయాలి. తద్వారా రైతులకు ఉపశమనం కలిగించడంతో పాటు, ఆస్తులను రూపొందించుకునే అవకశాం ఏర్పడు తుంది. పేదలకు ప్రస్తుత పరిస్థితులలో బియ్యం, నగదు పంపిణీ చేయడం ఎంతకాలం చేస్తారన్నది అనుమానమే. అందువల్ల ప్రతి చేయికి పని అన్న నినాదంతో ముందుకు సాగాలి. ముస్కుందు ఉపాధి కల్పనతో పాటు ఉత్పాదకత పెంచే దిశగా కార్యాచరణ చర్యలు ఉండాలి. నిజాం పాలనలో కరువుకాటకాలు వ్యాపించినప్పుడు ప్రజలకు ఉపాధి కల్పించడానికై హైదరాబాద్ నగరానికి మణిహారంగా ఉన్న హుస్సేన్ సాగర్‌ను తవ్వించారని చెబుతారు. అలాగే చెరువుల త్వకం చేపట్టారు. అలాంటి పనులనే చేయాలి. రోడ్లు, చెరువుల తవ్వకం, వస్తూత్పత్తిని పెంచడం వంటివి చేసుకోవాలి. దిగుమతులను పూర్తిగా నిషేధించకున్నా స్వయం సత్తా చాటాల్సి ఉంది. అందుకు ప్రభుత్వాలతో కలసి కేంద్రం కార్యాచరణ చేయాలి. కరోనా సంక్షోభాన్ని అవకాశంగా మలచుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేయిచేయి కలిపి ఉపాధి కల్పనతోపాటు భారీ ఎత్తున మౌలిక సదుపాయాల కల్పనకు పూనుకోవడం తప్ప మరో గత్యంతరం లేదు. కరోనా వైరస్ వంటి మహమ్మారులు ముస్కుందు కూడా ప్రపంచాన్ని పట్టి పీడించవన్న గ్యారెంటీ లేదు. కావున మనమంతా అన్‌ఇనంటికి సిద్ధపడి ఎదురొడ్డి నిలవడం అలవాటు చేసుకోవాలి. ఈ అనుభవాలను దృష్టిలో పెట్టుకుని వివిధ దేశాల ఆర్థిక వ్యవస్థలపై పెను ప్రభావం పడకుండా ఉండేలా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆర్థికవేత్తలు, ఇతర నిపుణులు దృష్టిపెట్టడం అవసరం.

విద్యాసంవత్సరంపై సర్వత్రా ఆందోళన

టెన్త్ పరీక్షలపై మరింత గందరగోళం

విద్యాసంవత్సరంపైనా తొలగని అనుమానాలు

న్యూఢిల్లీ,ఏప్రిల్24(ఆర్ఎన్ఎ): లాక్‌డౌన్ పరిస్థితులు చూస్తుంటే ఇప్పటికిప్పుడు విద్యాసంవత్సరం ప్రారంభం అవుతుందన్న దాఖలాలు కానరావడం లేదు. జూన్,జూలైలో కూడా విద్యాసంవంతసరం ప్రారంభం అవుఉతందన్న నమ్మకం కలగడం లేదు. లాక్‌డౌన్ ముగిసినా బయటకు వచ్చి తిరిగే పరిస్థితి ఉండదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ దశలో ఆన్‌లైన్ పాఠాలతో విద్యా సంవత్సరం ప్రారంభించే అవకాశం ఉందని కూడా వార్తలు వినవస్తున్నాయి. కరోనా నేపథ్యంలో ఇప్పటికే రద్దయిన పదో తరగతి పరీక్షల నిర్వహణ సాధ్యమా అన్న సందేహాలు కూడా వస్తున్నాయి. ముందుగా ప్రకటించినట్లు మార్చి 23 నుండి ఏప్రిల్ 8 వరకు పదో తరగతి పరీక్షలు జరగాల్సి ఉంది. అనూహ్యంగా ముంచుకొచ్చిన కరోనా కారణంగా వాటిని వాయిదా వేయకతప్పలేదు. ప్రస్తుత లాక్‌డౌన్ ఎపిలో మే 3 వరకు, తెలంగాణలో 7వరకు ఉంటుంది. లాక్‌డౌన్ ఎత్తేస్తారా అన్నది ఓ ప్రశ్న. ఎత్తేస్తే ఇప్పటికిప్పుడు విద్యార్థులు బయటకు వచ్చి పరీక్షలు రాస్తారా అన్నది మరో ప్రశ్న. ఈ దశలో కొందరు విద్యావేత్తలు ఆన్‌లైన్ టెస్టులతో కానివ్వాలని సూచించారు. ఇది కూడా అంత ఆమోదయోగ్య సూచన కాదు. ఎందుకంటే పిల్లలు ఆన్‌లైన్ పరీక్షలకు అలవాటు పడలేదు. ఇటువంటి క్లిష్ట సమయంలో ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించడం అవసరం. పదవ తరగతి కాబట్టి విద్యార్థుల ఉత్తీర్ణతకు సంబంధించిన మార్కులతో కూడిన పాస్ సర్టిఫికెట్‌ను బోర్డ్ జారీచెయ్యాల్సిన అవసరం ఉంటుంది. ఒకవేళ మేలో పరీక్షలునిర్వ హించాలన్నా ఎండాకాలం కావడంతో సాధ్యం కాకపోవచ్చు. ఈ నేపథ్యంలో మే 3 తరవాతనైనా పరిస్థితి అదుపులోకి వస్తుందా అనేది అనుమానమే. అదుపులోకి వచ్చినప్పటికి లాక్‌డౌన్ సమయంలో పాటిస్తున్న నిబంధనలు కొనసాగించాల్సిన అవసరం తప్పకుండా ఉంటుంది. సమూహాలుగా బైటకు రావడం, గుమికూడటంలాంటి నిషేధాజ్ఞలు కొనసాగుతూనే ఉంటాయి. ఇటువంటి పరిస్థితులలో 10వ తరగతి పరీక్షల నిర్వహణ తేలిక కాదు. ఈ పరీక్షలఉ ఓ వైపు ఇలా ఉండగానే ఇంటర్ ఫలితాలు అలాగే ఉండిపోయాయి. ఎంసెట్ లాంటి సెట్లు కూడా నిర్వహించాల్సి ఉంది. అలాగే కొత్త విద్యాసంవత్సరం గురించి ఆలోచించాలి. ఈ సమస్యలపై అధికారుల్లో కన్నా ఇప్పుడు విద్యార్థుల్లోనే ఆందోళన ఎక్కువగా కనిపిస్తోంది. ఈ ఏర్పాట్లన్నీ స్వల్ప వ్యవధిలోనూ, పటిష్ఠంగానూ చెయ్యడం సాధ్యం కాకపోవచ్చు. తల్లిదండ్రులు కూడా విద్యార్థుల భవిష్యత్‌పై ఆందోళనలో ఉన్నారు. అయితే ప్రాణాలు ముఖ్యం కనుక ముందు ఈ సంకటం నుంచి బయటపడితే విద్యాసంవత్సరం అన్నది ఆలోచన చేయవచ్చు. కరోనా నిషేధాజ్ఞల నేపథ్యంలో కొత్త విద్యాసంవత్సరం ప్రారంబించడం ప్రభుత్వానికి కత్తిమీద సామే కాగలదు. ఇక విద్యార్థులవైపునుండి చూస్తే ఈపాటికి పరీక్షలైపోయి సెలవులను హాయిగా గడుపుతూ వచ్చే విద్యా సంవత్సరానికి ఎక్కడ చేరాలో ప్రణాళికలు వేసుకుంటూ ఫలితాలకోసం ఎదురుచూస్తూ వుండేవారు. మరి ఇప్పటి వారి మానసిక పరిస్థితిని మనం అర్థం చేసుకోవాలి. పరీక్షలు కాలేదు. ఎప్పుడు జరుగుతాయో తెలియదు. అప్పటివరకు ఇంట్లోనే ఉండి అయి పోయిన సిలబస్‌నే మళ్ళీ మళ్ళీ చదువుతూ వాళ్ళు మానసిక ఆందోళనకు గురికావల్సి వస్తోంది. ఇదిలా ఉంటే కొన్ని జూనియర్ కాలేజీలు 10వ తరగతి విద్యార్థులకు ఇంటర్లోకి అడ్మిషన్లు ఇచ్చి ఇంటర్మీడియట్ సిలబస్‌ను ఆన్‌లైన్ క్లాసులు ప్రారంభిస్తున్నట్లు సమాచారం వచ్చింది. ఇటువంటి పరిస్థితులలో ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకోక ముందే కదలడం సరికాదు. విద్యార్థులలోని మానసిక ఆందోళనను తొలగించే విధంగా వచ్చే విద్యా సంవత్సరానికి ప్రణాళికలు సిద్ధం చేయాలి. కరోనా సమస్య వచ్చింది కాబట్టి వచ్చే విద్యా సంవత్సరం నష్టపోకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టవచ్చు. అదికూడా కరోనా విజృంభణ తగ్గముఖం పట్టిన తరవాత మాత్రమే సాధ్యమవుతుంది. విద్యా సంవత్సరం ప్రారంభకాలంలో తీసుకోవాల్సిన చర్యలను నిపుణులతో చర్చించాలి.

గత 24 గంటల్లో 1,684 పాజిటివ్ కేసులు నమోదు

న్యూఢిల్లీ, ఏప్రిల్24: భారత్‌లో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 24 గంటల వ్యవధిలో కొత్తగా 1,684 నమోదైనట్లు కేంద్ర ఆరోగ్యశాఖ తెలిపింది.

శుక్రవారం మధ్యాహ్నం వరకు దేశంలో కరోన కేసుల సంఖ్య 23,077కు పెరిగిందని వెల్లడించింది. భారత్‌లో కరోనా బాధితుల రికవరీ 20.57శాతంగా ఉందని పేర్కొంది.

'గడచిన 28 రోజుల్లో 15 జిల్లాల్లో జీరో పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయి. అలాగే ఇవాళ్టి వరకు, గత 14 రోజుల్లో దేశంలోని 80 జిల్లాల్లో ఒక్క పాజిటివ్ నిర్ధారణ కాలేదు. ప్రస్తుతం దేశంలో 17,610 యాక్టివ్ కేసులున్నాయి. 24 గంటల్లో 491 మంది కోలుకున్నారు. ఇప్పటి వరకు 4,078వేల మంది బాధితులు కోలుకున్నారు. శుక్రవారం వరకు 5 లక్షలకు పైగా కరోనా టెస్టులు పూర్తి చేశామని' కేంద్ర ఆరోగ్య శాఖ జాయింట్ సెక్రటరీ లవ్ అగర్వాల్ వివరించారు.

కరోనా నివారణకు పోలీస్ శాఖ కృషి అమోఘం

-సాంకేతిక సిబ్బంది పనితీరు అద్భుతం: డిజిపి

విజయవాడ,ఏప్రిల్24(ఆర్ఎన్ఎ): ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ సాంకేతిక బృందాన్ని డీజీపీ గౌతమ్ సవాంగ్ అభినందించారు. కరోనా వైరస్ నుంచి ప్రజలను కాపాడేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారధ్యంలో పోలీస్ శాఖ అన్ని చర్యలు తీసుకుంటోందని ఆయన తెలిపారు. డీజీపీ శుక్రవారం విజయవాడలో మాట్లాడుతూ వివిధ దేశాల నుంచి రాష్ట్రానికి వచ్చినవారిపై నిఘా కోసం అత్యంత సాంకేతిక పరిజ్ఞానం వినియోగించినట్లు వెల్లడించారు. దేశంలోనే మొదటిసారిగా హోం క్వారంటైన్ యాప్ ద్వారా జియో ఫెన్సింగ్ టెక్నాలజీతో పర్యవేక్షించినట్లు చెప్పారు. 22,478 మందిపై ఇరవై ఎనిమిది రోజులపాటు నిఘా ఏర్పాటు చేశామని, జియో ఫెన్సింగ్ టెక్నాలజీ నిబంధనలు ఉల్లంఘించిన 3043 మందిపై కేసులు నమోదు చేసినట్లు డీజీపీ పేర్కొన్నారు. 28 రోజుల హోం క్వారంటైన్ పూర్తి కావడంతో వారిపైన ఉన్న ప్రత్యేక ఆంక్షలను తొలగిస్తున్నట్లు చెప్పారు. యాప్ ద్వారా అత్యధికంగా తూర్పు గోదావరి, విశాఖ పట్నం జిల్లాలలో ఎక్కువ మందిపై నిఘా పెట్టామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల మేరకు సాధారణ ప్రజలతో కలసి బయట తిరిగేందుకు వెసులుబాటు కల్పిస్తున్నామని డీజీపీ తెలి

పూర్తిస్థాయి కోవిడ్ ఆసుపత్రిగా గాంధీ

కరోనా పాజిటివ్ బాధితులందరికి ఇక్కడే వైద్య చికిత్స
పీడియాట్రీషియన్ల పర్యవేక్షణలో చిన్నారులకు మెరుగైన చికిత్స
కొత్తగా 27 కేసులు నమోదు..మృతుల సంఖ్య 25కు చేరిక
కరోనాపై మంత్రి ఈటల రాజేందర్ సమీక్ష

హైదరాబాద్,ఏప్రిల్24(ఆర్ఎన్ఎ): గాంధీ ఆసుపత్రిని పూర్తిస్థాయి కోవిడ్ ఆసుపత్రిగా ప్రకటించామని తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఈటల రాజేందర్ తెలిపారు. గురువారం ఆయన గాంధీ ఆసుపత్రిలో కరోనా పాజిటివ్ వ్యక్తుల అడ్మిషన్లు, వైద్యం, పరీక్షలు, డిశ్చార్జ్‌లపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం రాష్ట్రంలో కరోనా పాజిటివ్ బాధితులందరికి ఇక్కడే వైద్య చికిత్స అందిస్తున్నామని పేర్కొన్నారు. గాంధీ ఆసుపత్రిని మొత్తం ఆరు యూనిట్లుగా విభజించాలని.. ప్రతి యూనిట్‌కు ఒక ప్రొఫెసర్‌ను ఇంఛార్జ్‌గా నియమించాలని మంత్రి సూచించారు. మరింత జాగ్రత్తగా వ్యవహరించాలి.. అన్నీ యూనిట్లలో సమానంగా రోగులు ఉండేలా చూడాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ రాజారావును ఆదేశించారు. బాధితుడు అడ్మిట్ అయినప్పటి నుంచి డిశ్చార్జ్ అయ్యే వరకు ఎప్పటికప్పుడు పూర్తి సమాచారం సిద్ధంగా ఉంచాలని మంత్రి కోరారు. బాధితులకు ఉదయం, సాయంత్రం పరీక్షలు నిర్వహించాలని.. డయాబెటిస్, బీపీ, ఇతర అనారోగ్య సమస్యలు ఉన్న వారి పట్ల మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని మంత్రి ఆదేశించారు. చిన్న పిల్లల తల్లిదండ్రులు ఆసుపత్రిలో ఉంటే వారి దగ్గరే ఉంచాలని మంత్రి సూచించారు. పీడియాట్రీషియన్ల పర్యవేక్షణలో మెరుగైన చికిత్స అందించాలని కోరారు. గాంధీ ఆసుపత్రిలో కేవలం కరోనా పాజిటివ్ బాధితులు మాత్రమే ఉన్నారు కాబట్టి.. వైరస్ వ్యాప్తి జరగకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. వైద్యులు, నర్సులు, పారామెడికల్, శానిటేషన్ సిబ్బంది విధిగా పీపీఈ కిట్లు ధరించాలని మంత్రి ఈటల రాజేందర్ సూచించారు. గాంధీ ఆసుపత్రిలో కరోనా పాజిటివ్ వ్యక్తుల అడ్మిషన్లు, వైద్యం, పరీక్షలు, డిశ్చార్జ్‌లపై సమీక్ష జరిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో కరోనా పాజిటివ్ బాధితులందరికి ఇక్కడే వైద్య చికిత్స అందిస్తున్నామని పేర్కొన్నారు. గాంధీ ఆసుపత్రిని మొత్తం ఆరు యూనిట్లుగా విభజించాలని.. ప్రతి యూనిట్‌కు ఒక ప్రొఫెసర్‌ను ఇంఛార్జ్‌గా నియమించాలని మంత్రి సూచించారు. గాంధీ ఆసుపత్రిలో కేవలం కరోనా పాజిటివ్ బాధితులు మాత్రమే ఉన్నారు కాబట్టి.. వైరస్ వ్యాప్తి జరగకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు.

కొత్తగా 27 పాజిటివ్ కేసులు

రాష్ట్రంలో గురువారం కొత్తగా 27 కరోనా పాజిటివ్ కేసులు నమోదైనట్లు ఈటల రాజేందర్ తెలిపారు. . కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య తెలంగాణలో 970కి చేరిందన్నారు. వీటిలో యాక్టివ్ కేసుల సంఖ్య 693గా ఉన్నట్లు తెలిపారు. వ్యాధి భారి నుంచి కోలుకుని ఇవాళ 58 మంది ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయినట్లు తెలిపారు. కాగా మొత్తం ఇప్పటి వరకు 262 మంది డిశ్చార్జీ అయినట్లు చెప్పారు. కోవిడ్-19 కారణంగా రాష్ట్రంలో ఇప్పటివరకు 25 మంది మృతిచెందినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో కరోనా కేసుల సంఖ్య తగ్గుముఖం పడుతుందని మంత్రి తెలిపారు. కరోనా నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపిన మంత్రి టెస్టులకు ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. 9 ల్యాబ్‌లు అందుబాటులోకి వచ్చాయన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మంత్రి ఐకేరెడ్డి

నిర్మల్ ,ఏప్రిల్23: నిర్మల్ జిల్లా మామడ మండలం న్యూ సాంగ్వి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రతి గ్రామానికి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశాం. రైతులు బాధపడాల్సిన అవసరం లేదు. కాస్తా ఓపికతో సామాజిక దూరం పాటిస్తూ ధాన్యం అమ్మకాలు పూర్తి చేసుకోవాలి. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కావాల్సిన ఏర్పాట్లను సిబ్బంది వెంటనే ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శశిధర్ రాజు, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు వెంకట్ రాంరెడ్డి, టీఆర్ఎస్ నాయకులు రాంకిషన్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ హరీష్ రావు, డీఆర్‌డీఏ పీడీ వెంకటేశ్వర్ రావు, ఏడీ వినయ్ బాబు, ఏఈవో నాగరాజు, జడ్పిటీసీ సోనియా రాథోడ్, సర్పంచ్ సుజాత శ్రీనివాస్ గౌడ్, రైతు సమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్ గంగా రెడ్డి, కన్వీనర్ చంద్రశేఖర్ గౌడ్,మండల నాయకులు లింగారెడ్డి, భాస్కర్ రావు, వికాస్ రెడ్డి, హనుమ గౌడ్, రాందాస్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

తమిళనాడులో మూడు రోజులు పూర్తిస్థాయి లాక్‌డౌన్

చెన్నై:, ఏప్రిల్ 24: తమిళనాడులోని ఐదు నగరాల్లో మూడు రోజులపాటు పూర్తిస్థాయిలో లాక్‌డౌన్‌ను అమలు చేయనున్నట్టు ఆ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రంలో కరోనా కేసులు ఎక్కువగా నమోదవుతున్న చెన్నై, మధురై, కోయంబత్తూర్, తిరుపూర్, సేలమ్‌లలో ఏప్రిల్ 26 నుంచి 28 వరకు మూడు రోజులపాటు లాక్‌డౌన్‌ను మరింత కఠినంగా అమలుచేస్తామని, ఎలాంటి మినహాయింపులు ఉండవని, ప్రజలు ఎట్టిపరిస్థితుల్లో తమ ఇళ్ల నుంచి బయటకు రావద్దని ముఖ్యమంత్రి కే పళనిస్వామి సూచించారు.

ఆదివారం (ఏప్రిల్ 26) ఉదయం 6 గంటల నుంచి బుధవారం (ఏప్రిల్ 28) రాత్రి 9 గంటల వరకు చెన్నై, మధురై, కోయంబత్తూర్‌లలో లాక్‌డౌన్ కొనసాగుతుందని, తిరుపూర్, సేలంలలో ఆదివారం నుంచి మంగళవారం వరకు రెండురోజులపాటు లాక్‌డౌన్ ఆంక్షలు అమల్లో ఉంటాయని ఆయన వెల్లడించారు.

తమిళనాడులో ఇప్పటివరకు 1,600 కరోనా కేసులు నమోదుకాగా, 20 మంది మరణించారు. అయితే ఒక్క చెన్నై నగరంలోనే 400 కేసులు నమోదవగా, కోయంబత్తూర్‌లో 134, తిరుపూర్‌లో 110 కరోనా కేసులు రికార్డయ్యాయి.

లాక్‌డౌన్ న ఉంచి మరికొన్నింటికి మినహాయింపు

వ్యవసాయ కార్యకలపాలు, మోబైల్ రీఛార్జలకు మినహాయింపు
ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, సిమెంట్ యూనిట్లకు కూడా వర్తింపు
24 గంటల్లో దేశవ్యాప్తంగా 1409 కరోనా పాజిటివ్ కేసులు
కేంద్ర ప్రభుత్వం ప్రకట

న్యూఢిల్లీ,ఏప్రిల్23(ఆర్ఎన్ఎ): కరోనా కట్టడికి దేశవ్యాప్తంగా అమలవుతున్న లాక్‌డౌన్ నుంచి కేంద్రం తాజాగా కొన్నింటిని మినహాయిస్తూ ప్రకటన చేసింది. మొబైల్ రీఛార్జ్ షాపులకు లాక్‌డౌన్ నుంచి మినహాంపునిస్తున్నట్లు హోం శాఖ సంయుక్త కార్యదర్శి పుణ్యశైల శ్రీవాత్సవ ప్రకటించారు. అంతేకాదు, గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కార్యకలాపాలకు కూడా లాక్‌డౌన్ నుంచి మినహాంపునిచ్చినట్లు ఆమె తెలిపారు. హాట్‌స్పాట్ కాని ప్రాంతాల్లో ఎలక్ట్రిక్ షాపులు, స్టేషనరీ షాపులు, పాల ఉత్పత్తి కేంద్రాలు, పప్పు మిల్లులు తెరవడానికి కేంద్రం అనుమతినిచ్చిందని ఆమె ప్రకటించారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, సిమెంట్ యూనిట్లకు లాక్‌డౌన్ నుంచి మినహాయింపు లభించింది. మరోవైపు గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 1409 కరోనా పాజిటివ్ కేసులు నమోదైనట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ లవ్ అగర్వాల్ వెల్లడించారు. దేశంలో మొత్తం కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 21,393కు చేరిందని ఆయన తెలిపారు. రెండు వారాలుగా 78 జిల్లాల్లో కొత్త కేసులు నమోదు కాలేదని స్పష్టం చేశారు. గడిచిన 28 రోజులుగా 12 జిల్లాల్లో ఒక్క కేసు కూడా నమోదు కాలేదన్నారు. ఇప్పటి వరకు 5 లక్షల మందికి కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించామని తెలిపారు. దేశ వ్యాప్తంగా నోడల్ అధికారుల నియామకం చేపడుతున్నట్లు కేంద్రం తెలిపింది. 30 రోజుల లాక్‌డౌన్‌ను ప్రజలు స్ఫూర్తివంతంగా పాటించారని కేంద్రం తెలిపింది. కేసుల సంఖ్య రెట్టింపు కాకూడదనేది తమ ప్రధాన లక్ష్యమని కేంద్రం స్పష్టం చేసింది.

ఢిల్లీలో కమ్యూనిటీ ట్రాన్స్‌మిషన్ లేదు

దేశరాజధాని ఢిల్లీలో వైరస్ కమ్యూనిటీ ట్రాన్స్‌మిషన్ లేదని మంత్రి సత్యేంద్ర జైన్ తెలిపారు. 45 రోజుల చిన్నారికి వైరస్ సోకిన విషయంలో విచారణ చేపట్టాలన్నారు. 50 ఏళ్ల వయసున్న వారి కేసులు 1464 ఉన్నట్లు మంత్రి తెలిపారు. 50 నుంచి 59 ఏళ్ల మధ్య వయసున్న వారి కేసులు 359గా ఉన్నాయన్నారు. 60 ఏళు దాటిన కేసులు 425 ఉన్నాయన్నారు. కోవిడ్19 వ్యాధి యువకులకు కూడా సోకుతున్నట్లు మంత్రి తెలిపారు. 50 ఏళ్ల కన్నా తక్కువ ఉన్నవారిలో డెత్ రేటు తక్కువగా ఉందన్నారు. విదేశీయులు, తబ్లీగ్ జమాత్ నుంచి వ్యాపించిన కేసులు దాదాపు ముగిసిపోయినట్లు తెలిపారు. ఇప్పుడు ఢిల్లీలో ఎటువంటి కమ్యూనిటీ ట్రాన్స్‌మిషన్ లేదన్నారు. ఆర్‌జీఎస్ఎస్‌హెచ్, ఎల్ఎన్‌జేపీ, సఫ్‌దార్‌జంగ్, లేడీ హార్డింగ్, ఎయిమ్స్, ఆర్ఎంఎల్, గంగారామ్, మ్యాక్స్ సాకెత్ హా స్పిటళ్లలో కోవిడ్19 చికిత్సలు అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రతి ఒక్కరూ ఐసీయూకు వెళ్లాల్సిన అవసరం లేదని, 1476 కేసుల్లో కేవలం 24 మంది మాత్రమే ఐసీయూలో ఉన్నట్లు మంత్రి తెలిపారు. ఢిల్లీలో కానీ దేశంలో కానీ.. ప్రపంచ దేశాలతో పోలిస్తే సీరియస్ కేసులు తక్కువే ఉన్నట్లు మంత్రి చెప్పారు. ఢిల్లీలో మొత్తం కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 2200 దాటింది.

సోషల్‌మీడియాలో వచ్చే పుకార్లను నమ్మొద్దు

తప్పుడు ప్రచారాలు వ్యాప్తి చేస్తున్న వారికి చట్టపరంగా చర్యలు తీసుకుంటాం
ఉదయం 06నుండి సాయంత్రం 06వరకు
అనుమతులుపొందిన మార్కెట్లు, దుకాణాలు తెరిచిఉంటాయి

కరీంనగర్, ఏప్రిల్ 24(నేటినిజం ప్రతినిది): కరోనా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో సోషల్‌మీడియాలలో వస్తున్న పుకార్లను నమ్మవద్దని కరీంనగర్ పోలీస్ కమీషనర్ విబి కమలాసన్‌రెడ్డి అన్నారు. కరోనా వైరస్ వ్యాప్తి నిరోధక చర్యల్లో భాగంగా లాక్‌డౌన్, రాత్రివేళల్లో కర్ఫ్యూలను పద్ధంధీగా అమలు చేస్తున్నామని తెలిపారు.

ఉదయం 06గంటల నుండి 09గంటల వరకు మాత్రమే దుకాణాలు, మార్కెట్లు, మెడికల్‌షాపులు తెలిచిఉంటాయని సోషల్‌మీడియాల ద్వారా వచ్చే పుకార్లను నమ్మవద్దని చెప్పారు. సోషల్‌మీడియాలో వస్తున్న వార్తలను నమ్మి భయాందోళన చెందాల్సిన అవసరం లేదని, ఉదయం 06గంటల నుండి సాయంత్రం 06గంటల వరకు అనుమతించబడిన కూరగాయల మార్కెట్లు, నిత్యావసర వస్తువుల కొనుగోలు కోసం సూపర్‌మార్కెట్లు, మెడికల్‌షాపులు తెరిచిఉంటాయని వివరించారు. ప్రజలు పుకార్లను నమ్మకుండా పైన సూచించిన నిర్ణీత సమయాలలో వివిధ రకాల వస్తువుల కొనుగోలుకు ఇంటినుండి బయటకు ద్విచక్ర వాహనంపై ఒకరు, కార్లు లేదా ఇతర వాహనాల్లో ఇద్దరు మాత్రమే ప్రయాణిస్తూ వచ్చి వస్తువులను కొనుగోలు చేసి ఇళ్ళలోకి వెళ్ళి స్వీయనిర్భంధాన్ని పాటించాలని కోరారు. నివాసిత ప్రాంతం నుండి మూడుకిలోమీటర్ల దూరం వ్యవధిలో వివిధ రకాల మార్కెట్లు, మెడికల్‌షాపులు తెరిచిఉంటాయని, ప్రజలు గుంపులుగుంపులుగా జమకూడి ఉండకుండా సామాజికదూరం పాటించాలని కోరారు.

సోషల్‌మీడియాల్లో తప్పుడు ప్రచారాలు, పుకార్లను పుట్టించడం, వాటిని వ్యాప్తి చేసే వారిపై చట్టపరంగా కేసులను నమోదు చేస్తామని స్పష్టం చేశారు. సోషల్‌మీడియాలలో తప్పుడు ప్రచారాలు, పుకార్లను పుటిస్తున్న సదరు గ్రూపులకు చెందిన అడ్మిన్‌లతోపాటు ఆ అసత్యపు ప్రచారాన్ని ఇతర గ్రూపులకు ఫార్వర్డ్ చేస్తున్న వారిపై సైబర్‌క్రైం విభాగంతోపాటు వివిధ విభాగాలకు చెందిన అధికారులు విచారణ జరుపుతున్నారని తెలిపారు. ప్రజలు సామాజికదూరాన్ని పాటించడం, తగు జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు వైద్యుల సలహాలను పాటించాలని చెప్పారు. స్వీయనిర్భందం, సామాజికదూరంలతోపాటు పైన పేర్కొన్న సూచనలు పాటించనట్లయితే వైరస్‌వ్యాప్తి చెందకుండా ఉంటుందని చెప్పారు. కరోనా వైరస్ వ్యాప్తి నియంత్రణకోసం పోలీసులు తీసుకుంటున్న చర్యలకు తమవంతు సహకారం అందిస్తున్న ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇదే విధానాన్ని లాక్‌డౌన్ పరిమితిపూర్తయ్యేంతవరకు పాటించడంతోపాటు పోలీసులు తీసుకుంటున్న చర్యల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. లాక్‌డౌన్, కర్ఫ్యూల గురించి సోషల్‌మీడియాలలో ప్రజలను తప్పుదోవ పట్టించడం, భయాందోళలకు గురిచేసే విధంగా వచ్చే పోస్టులపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అత్యవసర సేవలందిస్తున్న విధుల్లో ఉన్న ఉద్యోగులు ఎవరివాహనాలను వారే వినియోగించాలని, కుటుంబసభ్యులు సైతం ఆవాహనాలను వినియోగించినట్లయితే సదరు వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అత్యవసర సేవలందించే వివిధ విభాగాలకు చెందిన ఉద్యోగులు తమతమ శాఖలద్వారా జారీచేయబడిన పాస్‌లను వెండలో ధరించాలని సూచించారు. లాక్‌డౌన్, కర్ఫ్యూలు పగడ్బంధీగా అమలవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో అకారణంగా రోడ్లపైకి వచ్చే వాహనాలను సీజ్‌చేయడంతోపాటు లాక్‌డౌన్ పూర్తయిన తర్వాత కోర్టులలో డిపాజిట్ చేస్తామని స్పష్టం చేశారు.

కామారెడ్డి జిల్లాలో కోవిడ్ 19 పై మంత్రి వేముల సమీక్ష

కామారెడ్డి: మాస్కులు ప్రతి ఒక్కరూ విధిగా ధరించాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. కామారెడ్డి కలెక్టర్ శరత్ చాంబర్లో అధికారులతో దాన్యం కొనుగోలు, కరోనా వైరస్ నియంత్రణ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మాంసం విక్రయించేవారు గ్లౌజులు, మాస్కులు ధరించాలని సూచించారు. కొనుగోలుదారులు మాస్కులు ధరించాలని పేర్కొన్నారు. కామారెడ్డి జిల్లాలో లాక్ డౌన్ అమలు పగడ్బంధీగా జరుగుతోందని చెప్పారు. ఉదయం 6 గంటల నుంచి11 వరకు మార్కెట్లో కూరగాయల విక్రయాలు చేపడుతున్నారని తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటలకు కిరాణా దుకాణాలు, సాయంత్రం 6 గంటలకు మెడికల్ దుకాణాలు మూసి వేస్తున్నారని చెప్పారు. జిల్లాలో కందుల, శనగల కొనుగోళు పూర్తయిందని చెప్పారు. సమావేశంలో ఎస్పీ శ్వేత, అదనపు కలెక్టర్ లు యాదిరెడ్డి, వెంకటేష్ దోత్రే, అసిస్టెంట్ కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, జిల్లా వైద్యాధికారి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

నా తెలంగాణ కోటి ఎకరాల మాగాణ

సాకారం కాబోతున్న జలకల
రంగనాయక్ సాగర్‌తో సిద్దిపేట ధన్యమయ్యింది
మీడియాతో మంత్రి కెటిఆర్

సిద్దిపేట,ఏప్రిల్24(ఆర్ఎన్ఎ): సిద్దిపేటకే కాదు రాజన్న సిరిసిల్ల జిల్లాను కూడా రంగనాయక సాగర్ ప్రాజెక్టు సస్యశ్యామలం చేస్తుందని మంత్రి కేటీఆర్ అన్నారు. సీఎం కేసీఆర్‌కు సిద్ధిపేట అంటే అమితమైన ప్రేమ. సిద్దిపేట ప్రజలు ధన్యజీవులు. చిరస్మరణీయ ఘట్టం మా చేతుల మీదుగా ప్రారంభం కావడం మా అదృష్టంగా భావిస్తున్నాం అని కెటిఆర్ అన్నారు.

ఈ ప్రాజెక్టుతో ఆరు నియోజకవర్గాలకు శాశ్వతంగా సాగునీరు అందనుందన్నారు. కాళేశ్వరం నిర్మాణంలో సీఎం కేసీఆర్ ఆలోచనలకు అనుగుణంగా హరీశ్‌రావు శ్రమించారు. కాళేశ్వరం నిర్మాణంలో శ్రమించిన హరీశ్‌రావుకు అభినందనలు. మెతుకు సీమ తెలంగాణకు బువ్వ పెట్టే జిల్లా కావాలని కోరుకుంటున్నా. కాళేశ్వరం నిర్మాణంలో సీఎం కేసీఆర్ ఆలోచనలకు అనుగూణంగా హరీశ్‌రావు శ్రమించారని కొనియాడారు. రంగనాయక సాగర్ ప్రారంభం తరవాత మంత్రి హరీష్ రావుతో కలసి కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. హరీశ్‌రావు నాయకత్వంలో కార్మికులు కాలంతో పోటీపడి శ్రమించారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో, మంత్రి హరీశ్‌రావు శ్రమతో తెలంగాణ రాష్ట్రం కోటి ఎకరాల మాగాణం కల త్వరలో సాకారమవుతుంది. రాబోయే రోజుల్లో తెలంగాణలో నాలుగు విప్లవాలు చూడబోతున్నాం. హరితవిప్లవం, మత్స్యసంపద పెరిగి నీలి విప్లవం, పాడి రైతులు క్షీర విప్లవం తీసుకువస్తారు, గొర్రెల పెంపకం ద్వారా గులాబి విప్లవం వస్తుందన్నారు. దేశానికే ఆదర్శంగా నిలిచే అగ్రశ్రేణి రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నానని తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణంగా శ్రమించిన కార్మికులకు, ఇంజినీర్లకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రాజెక్ట్ కోసం భూములిచ్చిన రైతులకు ధన్యవాదాలు తెలిపారు. వారి రుణం తీర్చుకోలేమన్నారు.

తెలంగాణ వచ్చినంత సంతోషంగా ఉంది

రంగనాయక్ సాగర్‌తో సిద్దిపేట కలనెరవేరింది
ప్రజల్లో ఉన్న అనుమానాలు పటాపంచలు అయ్యాయి
ప్రాజెక్టును సాకారం చేసి చూపిన నేత కెసిఆర్
మీడియాతో మంత్రి హరీష్ రావు

సిద్దిపేట,ఏప్రిల్24(ఆర్ఎన్ఎ):ఆనాడు తెలంగాణ ప్రకటన వచ్చిన రోజు ఎంతో సంతోషంగా ఉందో... ఇప్పుడు సిద్దిపేటకు గోదావరి తరలిరావడంతో కూడా అంతే సంతోషంగా ఉందని మంత్రి హరీశ్‌రావు అన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం అంటే దశాబ్దాలు కాదని మరోసారి సీఎం కేసీఆర్ నిరూపించారని అన్నారు. దేశ చరిత్రలోనే ఒక టర్మ్‌లో జగరడం తెలంగాణకే సాధ్యమయ్యిందన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో కూలీల కృషి మరువలేం. సిద్ధిపేటకు గోదావరి జలాలు రావడం దశబ్దాల కల.. సీఎం కేసీఆర్ అవిశ్రాంతంగా శ్రమించి సిద్దిపేట వాసులు చిరకాల స్వప్నాన్ని నెరవేర్చారు.

ప్రాజెక్టు నిర్మాణంలో శ్రమించిన అందరికీ కృతజ్ఞతలు. సమైక్యరాష్ట్రంలో సిద్దిపేట జిల్లాలో ఒక ఎకరానికి నీళ్లు రాలేదు. కాలమైతే తప్ప కడుపు నిండని పరిస్థితి ఉండే.

లక్షలాది మంది మధ్య జరుపుకోవాల్సిన అపురూప ఘట్టాన్ని కరోనా వల్ల నిరాడంబరంగా జరుపుకుంటున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం మాదిరిగానే ఈ జల సాధన ఉద్యమం విజయవంతం అయింది. కేసీఆర్ కల సాకారమైంది.ఒక్క ఇల్లు కూడా ముంపునకు గురికాకుండా 3 టీఎంసీల నీటి సామర్థ్యంతో రంగనాయక సాగర్ ప్రాజెక్టు నిర్మించుకోవడం

ఒక అరుదైన ఘట్టం అన్నారు. ఇది సీఎం కేసీఆర్, తెలంగాణ ప్రభుత్వ పనితీరుకు గొప్ప నిదర్శనం. భూములిచ్చి త్యాగాలు చేసిన రైతులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా.

మీ త్యాగాలు మరువలేనివి. త్యాగాలు చేసిన రైతుల పేర్లు సువర్ణాక్షరాలతో లిఖించబడి ఉంటుంది. రంగనాయక సాగర్ ప్రాజెక్టుతో సిద్దిపేట నియోజకవర్గంలో 71,516 ఎకరాలకు సాగునీరు అందుతుంది. చెరువులు, కుంటలు నిండుతాయని తెలిపారు. కాళేశ్వరం చేపట్టిన నాటినుంచి కేసులు వేసి అన్ని రకాలుగా అడ్డుకున్నారని, ప్రజలు కూడా అనుమానం పడ్డారని హరీష్ రావు అన్నారు. అయితే ఆ కలను సాకారం చేసిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందని, అందులో భాగస్వామ్యం అయినందుకు తనకు గర్వకారణంగా ఉందన్నారు.

గాయం నుంచి పూర్తిగా కోలుకున్నా: భువీ

న్యూఢిల్లీ. ఏప్రిల్ 24: గాయం నుంచి పూర్తిగా కోలుకున్నానని, మైదానంలో అడుగు పెట్టేందుకు ఎంతో ఆత్రుతతో ఎదురుచూస్తున్నానని టీమ్?ఇండియా స్టార్ పేసర్ భువనేశ్వర్ కుమార్ చెప్పాడు. గాయం వల్ల ఈ ఏడాది మొదట్లో జరిగిన న్యూజిలాండ్ పర్యటనకు వెళ్లలేకపోయిన అతడు లండన్?లో శస్త్రచికిత్స చేయించుకున్నాడు. ఆ తర్వాత జాతీయ క్రికెట్ అకాడమీలో ఉంటూ గాయం నుంచి కోలుకున్నాడు. భువీ చివరగా డిసెంబర్?లో విండీస్?తో టీ20 మ్యాచ్ ఆడాడు. ప్రస్తుతం లాక్?డౌన్ కారణంగా ఇంటికే పరిమితమయ్యాడు. ఈ తరుణంలో శుక్రవారం ఓ వెబ్?సైట్?కు భువీ ఇంటర్వ్యూ ఇచ్చాడు.

"నేను పూర్తిగా కోలుకున్నా. ఆట కోసం ఉత్సాహంగా ఎదురుచూస్తున్నా. నిత్యం ప్రయాణాలు, శిక్షణ, ఆటతో బిజిగా ఉండే నా లాంటి వ్యక్తికి ఇంట్లో ఎక్కువసేపు ఉండడం కష్టమే. ఇలాంటి సమయంలో కూడా ప్లేయర్లు ఫిట్?నెస్?కు ప్రాధాన్యమివ్వాలి. ఇంట్లోనే సురక్షితంగా ఉండాలి. 'స్టేసేఫ్? స్టేస్ట్రాంగ్?' చాలెంజ్? స్వీకరించాక నేను మరింత ఎక్కువగా వ్యాయామం చేస్తున్నా. అయితే ఇంట్లో ఎక్కువగా జిమ్ పరికరాలు లేవు" అని భువీ చెప్పాడు. అలాగే సన్?రైజర్స్ హైదరాబాద్ జట్టుకు విలియమ్సన్?, వార్నర్ అద్భుతంగా కెప్టెన్సీ చేశారని భువనేశ్వర్ కుమార్? ప్రశంసించాడు.

అన్నార్తుల ఆకలి తీరుస్తున్న ఆలయాలు

కరోనా నేపథ్యంలో ప్రధాన ఆలయాల్లో అన్నప్రసాదాలు తయారీ

తిరుపతి,ఏప్రిల్24(ఆర్ఎన్ఎ): కరోనా సంక్షోభంలో ఇప్పుడు అనేక దేవాలయాలు పేదలకు అండగా నిలుస్తున్నాయి. నిత్యాన్నదాన పథకాన్ని పేదలకు అన్నం పెట్టే సంస్థలుగా మారాయి. ప్రధాన దేవాలయాల్లో ఈ కార్యక్రమిం గత నెలరోజులుగా నిరంతరాయంగా సాగుతోంది. తిరుపతి, అన్నవరం, విజయవాడ కనకదుర్గ, వేములవాడ, సింహాచలం, యాదాద్రి, శ్రీశైలం తదితర ప్రముఖ ఆలయాలు తమవంతుగా అన్నప్రసాందతో పేదల ఆకలిని తీరుస్తున్నాయి. వేల మందిని కబళిస్తున్న కరోనావైరస్ కారణంగా దేవాలయాలు మూతపడ్డాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం బడులు, గుడులు క్వారంటైన్ కేంద్రాలుగా మారిపోతున్నాయి. ప్రముఖ దేవాలయాలకు చెందిన భవనాలు కూడా క్వారంటైన్ సెంటర్లుగా మారి సేలందిస్తున్నాయి. కరోనా బాధితుల కోసం తిరుమల-తిరుపతి దేవస్థానం, శ్రీకాళహస్తి, కాణిపాకం ఆలయాలు తమ దేవస్థానాల అనుబంధ భవనాలను క్వారంటైన్ కేంద్రాలకు ఇచ్చేశాయి. ఆయా ప్రాంతాల్లో చిక్కుకుపోయిన వివిధ రాష్ట్రాలు, విదేశీయులు కూడా ఆశ్రయం పొందుతున్నారు. టీటీడీకి చెందిన సత్రాలు, గెస్ట్‌హౌస్‌లు ఇందులో ప్రధానమైనవి. తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చే వేలాదిమంది భక్తులు, కొండ పైన ఉన్న సత్రాలతో పాటు కింద ఉండే ఈ సత్రాల్లో విడిది చేస్తారు. ఈ భవనాలు నిత్యం భక్తుల రద్దీతో కిటకిటలాడుతుంటాయి. తిరుపతి బస్టాండ్ సమీపంలో, విశాలమైన ప్రాంగణంలో ఉన్న శ్రీనివాసం, మాధవం భవనాల్లో ప్రస్తుతం నిరాశ్రయులు, వలస కూలీలు, అన్నార్తులు సేదతీరుతున్నారు. లాక్ డౌన్ కారణంగా సొంతూళ్లకు వెళ్లలేక, ఉన్న ఊరిలో ఆశ్రయం పొందలేక ఇబ్బంది పడుతున్న వందలాదిమంది సాధారణ ప్రజలు ఇక్కడ ఉంటున్నారు. అలాగే టీటీడీ ఇక్కడి అన్నార్తుల ఆకలి కూడా తీరుస్తోంది. ఈ సంక్షోభ సమయంలో తమవంతు సాయంగా రోజుకు 1.4లక్షల మందికి ఆహారపు పొట్లాలను అందజేస్తోంది. దీనికోసం దాదాపు 500మంది దాకా టీటీడీ ఉద్యోగులు రెండు షిఫ్టుల్లో పనిచేస్తున్నారు. కాణిపాకం దేవస్థానం అధికారులు ఆలయానికి చెందిన 100 గదుల 'గణిళిష్ సదన్' భవనాన్ని కొన్నిరోజులపాటు క్వారంటైన్ సెంటర్ కోసం కేటాయించారు. దేవాలయ సత్రాల్లో గదులు, బాత్‌రూంలు వేరువేరుగా ఉంటాయి. కరోనా అనుమానితులు సోషల్ డిస్టెన్స్ పాటించడం చాలా అవసరం. అందుకు దేవాలయ సత్రాలు అనుకూలంగా మారాయి. శ్రీకాళహస్తి ఆలయం కూడా మొదట్లో దేవస్థానానికి చెందిన 'గంగా సదనం' గెస్ట్‌హౌన్‌ను ప్రభుత్వానికి ఇచ్చింది. ప్రస్తుతం శ్రీకాళహస్తిలో పాజిటివ్ కేసులు పెరుగుతున్నాయి.

దీంతో కాళహస్తి మొత్తంగా లాక్‌డౌన్‌లోకి వెళ్లింది. మరోవైపు అన్ని దేవాలయాల అన్నప్రసాద కేంద్రాలు ఇప్పుడు అన్నదానం చేస్తున్నాయి. దీంతో పేదల ఆకలికి ఢోకా లేకుండా పోయింది.

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో రెడ్‌జోన్ తొలగింపు

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 24: నాగర్‌కర్న

సూర్యాపేటలో కేసులతో ఉమ్మడి వరంగల్ జిల్లా ఉలిక్కిపాటు

జనగామ జిల్లాలో పాజిటివ్ కేసుతో ఆందోళన

వరంగల్,ఏప్రిల్24(ఆర్ఎన్ఎ): వరంగల్ ఉమ్మడి జిల్లాపై సూర్యపేట ప్రభావం ఎక్కువగా ఉండటంతో పోలీసులు మహబూబాబాద్ - సూర్యాపేట జిల్లాల సరిహద్దులను మూసివేశారు. ఇటీవల సూర్యపేటకు వెళ్లి వచ్చిన వారిని పోలీసులు క్వారంటైన్ సెంటర్‌కు తరలించారు. దంతాలపల్లి మండలం పడమటిగూడెంలో 11 మంది హోం క్వారంటైన్‌కు తరలించగా... మల్యాలలో మరో నలుగురిని ప్రభుత్వ క్వారంటైన్‌కు తరలించారు. వీరంతా సూర్యపేట నుంచి వచ్చిన వారని పోలీసులు తెలిపారు. మరోవైపు జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం బండనాగారంలో ఓ ఆర్మీ ఎస్సైకి కరోనా పాజిటివ్ వచ్చింది. ఈ ఘటన గ్రామంతో పాటు జిల్లాలో కలకలం రేపింది. దీంతో మండల ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. జనగామ జిల్లా కరోనా పాజిటివ్‌తో బెంబేలెత్తింది. బండనాగారానికి చెందిన 48 ఏండ్ల వ్యక్తి పంజాబ్‌లో ఆర్మీ ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్నారు. గత నెల 18న హజ్రత్ నిజాముద్దీన్ రైలెక్కి 19న కాజీపేటలో దిగాడు. అక్కడి నుంచి బస్సులో స్వగ్రామానికి వచ్చాడు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు అధికారులకు సమాచారం ఇచ్చారు. జనతాకర్యూ విధించిన మూడు రోజులకు మండల స్థాయి అధికారులు ఆ వ్యక్తిని కలిశారు. కొద్ది రోజులు ఇంటిలోనే ఉండాలని సూచించారు. అప్పటి నుంచి హోం క్వారంటైన్‌లో ఉన్న ఆ వ్యక్తికి కరోనా వైరస్ లక్షణాలు కనిపించాయి. దీంతో మండల స్థాయి అధికారులు ఈ నెల 21న ఆ వ్యక్తిని జనగామకు తీసుకెళ్లి శాంపిల్స్ సేకరించి హైదరాబాద్‌కు పంపించారు. ఆ వ్యక్తి తిరిగి గ్రామానికి వచ్చాడు. గురువారం సాయంత్రం సదరు వ్యక్తి రిపోర్టులు వచ్చాయి. అందులో కరోనా పాజిటివ్‌గా తేలడంతో ఆర్డీవో మధుమోహన్, సీఐ సంతోశ్‌కుమార్, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, వైద్యాధికారులు నవీన్, వైద్య సిబ్బంది ఆ గ్రామానికి వెళ్లారు. బాధిత వ్యక్తిని వాహనంలో సికింద్రాబాద్ గాంధీ దవాఖానకు తరలించారు. బాధిత కుటుంబ సభ్యులు ఏడుగురిని జనగామ క్వారంటైన్‌కు పంపించారు. బాధిత వ్యక్తి ఇప్పటి వరకు ఎవరెవరిని కలిశాడు, వారి కుటుంబ సభ్యులు ఇంకెందరిని కలిశారన్న విషయమై అధికారులు ఆరా తీస్తున్నారు. ప్రశాంతంగా ఉన్న బచ్చన్నపేట మండలంలో తొలికేసు నమోదు కావడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అయితే ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అంటున్నారు. మండలి చీఫ్‌విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు ఈ వ్యవహారంపై ఆరా తీసారు.

రాజకీయలు కాదు హమాలీలు.. గన్నీ సంచులు తెప్పించు..

కరీంనగర్, ఏప్రిల్ 24(నేటినిజం ప్రతినిది): రాష్ట్ర బీసీ సంక్షేమం, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ జిల్లా కేంద్రంలో మీడియా సమావేశం నిర్వహించారు. ధాన్యం కొనుగోళ్లపై రాజకీయం చేయవద్దని హితవ పలికారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కి ధాన్యం కొనుగోళ్లపై అవగాహన లేదని పేర్కొన్నారు. కేంద్రం నిర్ణయించిన కనీస మద్దతు ధరకు ఇండియాలో ఒక్క తెలంగాణ ప్రభుత్వం మాత్రమే ధాన్యం కొనుగోలు చేస్తోందని తేల్చి చెప్పారు. రైతులు పంట పండించే ముందు ఎదురైన ఇబ్బందులను సంజయ్ ఎందుకు పట్టించు కోలేదని ప్రశ్నించారు. ఇపుడు హమాలీల కొరత ఉంది. బీహార్ సీఎంతో మాట్లాడి అక్కడి హమాలీలను రప్పించు. గన్నీ బ్యాగుల కొరత ఉంది రాంవిలాస్ పాశ్వాన్ ఆఫీసు ముందు ధర్నా చేసి తెప్పించు. ఇలాంటి ఇబ్బందులు పట్టించుకోకుండా.. కేవలం తరుగు మీదనే రాజకీయం చేయటం ఏమిటని ప్రశ్నించారు.

ఎఫ్ఏక్యూ నిబంధనల ప్రకారం క్వింటాలు ధాన్యం ఇస్తే 68 కిలోల బియ్యం ఇవ్వం మిల్లర్లు ఇవ్వాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఎఫ్ సీఐ కార్యాలయం ముందు దీక్ష చేసి ఎఫ్ఏక్యూ నిబంధనలు మార్పించు.. క్వింటాలు ధాన్యం ఇస్తే 60 - 50 కిలోల బియ్యం ఇచ్చేలా చేయి.. అపుడు రైతులు మెచ్చుకుంటరు.. మిల్లర్లు సంతోష పడుతరు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ప్రభుత్వాలు ఎందుకు కొనుగోళ్లు జరపడం లేదని అడిగారు. ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఉన్నా సీఎం కేసీఆర్ రైతులు పండించిన ప్రతి గింజ కొనుగోలు చేస్తామని ప్రకటించారు. మాట మీద నిలబడి కొనుగోళ్లు పూర్తి చేస్తాం. అవగాహన లేకుండా రైతుల మనోధ్యైర్యం దెబ్బతినేలా వ్యవహరించడం సంజయ్‌కి మంచిది కాదని హితవు పలికారు.

నేటి కవిత



ధాన్యం కొనుగోళ్లను పట్టించుకోని సర్కార్

రైతులు ఆందోళన చేస్తున్నా పట్టింపు లేదు
కడుపు మండి రైతులు ధాన్యం తగుల బెడుతున్నారు
బిజెపి ప్రశ్నిస్తే రాజకీయమంటూ విమర్శలు
పాతబసత్‌ఈలో కరోనా ఎందుకు కంట్రోల్ చేయడం లేదు
రైతుదీక్ష చేపట్టిన బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్

హైదరాబాద్,ఏప్రిల్24(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో రైతు సమస్యలు, కూలీల ఇబ్బందులను ఎన్నిసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా స్పందించడం లేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ అన్నారు. న్యాయం చేయమని కోరిన రైతులపై కేసులు పెడుతున్నారని విమర్శించారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చే సమయానికి లాక్‌డౌన్ విధించడంతో కూలీలు దొరకక, ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయక, ఐకేపీ సెంటర్లలో సరైన ఏర్పాట్లు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. మరో వైపు ప్రభుత్వం చెప్పిన విధంగా ధాన్యం కొనుగోళ్లు జరగడం లేదన్నారు. రైతుల సమస్యలను పరిష్కరిం చాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం బండి సంజయ్ రైతుదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వారం రోజులుగా రైతుల సమస్య లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. కరోనా విపత్తుపై అఖిలపక్షం ఏర్పాటు చేయమంటే ముఖ్యమంత్రి కేసీఆర్ ఎందుకు జంకుతున్నారని బండి సంజయ్ ప్రశ్నించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై బీజేపీ తెలియజేసినప్పటికీ ప్రభుత్వం స్పందించలేదు. వడగండ్ల వానతో రైతాంగానికి తీరని నష్టం ఏర్పడింది. కొనుగోళ్లలో రైతులు అనేక ఇబ్బందులు ఎదురవు తున్నాయి. ప్రతిపక్షం చేసిన సూచనలు సలహాలు పట్టించుకోవడం లేదు. టోకెన్లు, డ్రా సిస్టంతో ఇబ్బందులు పడుతున్నారు. ధాన్యం కొనుగోలు చాలా కేంద్రాలలో ప్రారంభం కాలేదు. తేమ, తాలు పేరుతో ధాన్యం ను దోపిడీ చేస్తున్నారు. 30 వేల కోట్లు పెడితే మద్దతు ధర ఎందుకు చెల్లించట్లేదు. ఐకేపీ కేంద్రాల్లో ఎలాంటి సౌకర్యాలు లేవు. మంత్రి కేటీఆర్ నియోజకవర్గలోనే ధాన్యం కాల్చివశారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. రైతుల ఇబ్బందులను ఎత్తి చూపితే.. బీజేపీ రాజకీయం చేస్తున్నారని విమర్శలు చేస్తున్నారు. రైతులను ఆదుకోవాల్సింది పోయి.. విమర్శలు చేస్తున్నారు. ప్రతిపక్ష పార్టీల సూచనలు తీసుకుని ఉంటే రాష్ట్రంలో ఈ పరిస్థితి దాపురించేది కాదు. రైతులు ఆత్మహత్యలు చేసుకోవద్దు.. మీకు అండగా బీజేపీ పోరాడుతుందని భరోసా ఇచ్చారు. పాతబస్తీలో ఎందుకు కరోనా కట్టడి కావడంలేదని బండి సంజయ్ ప్రశ్నించారు. వివిధ దేశాలు, రాష్ట్రాల నుంచి వచ్చిన వారిని అడ్డుకుని క్వారంటైన్ తరలించకుండా ఎంపి అసదుద్దీన్ ఓవైసీ అడ్డుకున్నారని అన్నారు. ఓ వర్గం వల్లే తెలంగాణలో కరోనా వ్యాప్తి చెందుతోందని బండి సంజయ్ పేర్కొన్నారు. పాతబస్తీలో లాక్‌డౌన్ అమలు చేయడానికి కేసీఆర్ భయపడుతున్నారన్నారు. ముస్లింలను క్వారంటైన్ చేయకుండా అసదుద్దీన్ అడ్డుకుంటున్నారని విమర్శించారు. అసద్ ఫోన్ చేయగానే కలెక్టర్లు, ఎస్పీలు వణికిపోతున్నారని బండి సంజయ్ పేర్కొన్నారు. దేశంలో కరోనా వ్యాప్తికి కారణం ఎవరో అందరికీ తెలుసన్నారు. రంజాన్ పేరుతో పాతబస్తీలో ప్రజలు రోడ్లమీదకు వస్తున్నా..ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఉగాది, శ్రీరామనవమి పండుగలు జరుపుకోకుండా.. హిందువులు లాక్‌డౌన్‌కు సహకరించారని బండి సంజయ్ కొనియాడారు. అలాగే ముస్లింలను ఎందుకు కట్టడి చేయరని అన్నారు.

తెలంగాణలో రైతులకు పెద్దదిక్కుగా ఉన్న కెసిఆర్

బండి సంజయ్‌ది రాజకీయ దీక్ష అన్న కడియం శ్రీహరి

వరంగల్,ఏప్రిల్24(ఆర్ఎన్ఎ): తెలంగాణ ఏర్పడ్డ తరవాత, కెసిఆర్ సిఎం అయిన తరవాతనే రైతులకు మేలు జరిగిందని, బండి సంజయ్ దీక్ష రాజకీయ దురుద్దేశ్యంతో కూడుకున్నదని మాజీ డిప్యూటి సిఎం, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. రైతులకు అన్ని వ ఇధాలా న్యాయం జరుగుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. హన్మకొండ చౌరస్తాలో కడియం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరి చర్మకారులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ.. కరోనా కట్టడిలో సీఎం కేసీఆర్ దేశానికే ఆదర్శంగా నిలిచారు అని తెలిపారు. సీఎం కేసీఆర్ విధానాలనే కేంద్రం అమలు చేస్తోందని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ పేదలను ఆదుకుంటున్నారని పేర్కొన్నారు. కడియం ఫౌండేషన్ ద్వారా వెయ్యి మంది పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశామని తెలిపారు. బీజేపీ ఎంపీ బండి సంజయ్‌ది రాజకీయ డ్రామా అని కడియం శ్రీహరి ధ్వజమెత్తారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ప్రతి గింజను కొనుగోలు చేస్తున్నామని స్పష్టం చేశారు. గిట్టుబాటు ధర కోసం బండి సంజయ్ ప్రధాని ఇంటి ముందు దీక్ష చేయాలని కడియం సూచించారు. అలా చేసి రాష్ట్రానికి మేలు చేయాలన్నారు.

రికార్డు స్థాయిలో కరోనా టెస్టులు

ఇప్పటివరకు 54,341 మందికి పరీక్షలు
ఆంధ్రప్రదేశ్ వైద్యారోగ్య శాఖ వెల్లడి

విజయవాడ,ఏప్రిల్24(ఆర్ఎన్ఎ): కరోనా వైద్య పరీక్షల్లో ఆంధ్రప్రదేశ్ రికార్డ్ సృష్టిస్తోంది. అత్యధికస్థాయిలో టెస్టులు చేస్తూ వరుసగా మూడోరోజూ మొదటి స్థానంలో నిలిచింది. పది లక్షల మందికి సగటున 1018 పరీక్షలు నిర్వహిస్తూ దేశంలోనే తొలిస్థానంలో నిలిచింది. తర్వాతి స్థానంలో తమిళనాడు, మూడో స్థానంలో రాజస్థాన్ నిలిచాయి. ఇప్పటివరకు 54,341 మందికి పరీక్షలు నిర్వహించామని ఆంధ్రప్రదేశ్ వైద్యారోగ్య శాఖ తెలిపింది. ఇందులో 955 మందికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణవగా, 145 మందిని ఆసుపత్రుల నుంచి డిశ్చార్జ్ చేశారు. గడిచిన 24 గంటల్లో 6306 మందికి కరోనా పరీక్షలు నిర్వహించామని తెలిపింది. సామాజిక నిఘా (కమ్యూనిటీ సర్వైలెన్స్) కోసం గురువారం నుంచి ర్యాపిడ్ కిట్లతోనూ పరీక్షలు చేస్తున్నట్లు పేర్కొంది. వీఆర్డీఎల్ ల్యాబ్‌లు, ట్రూనాట్ సెంటర్ల ద్వారా కరోనా పరీక్షలు నిర్వహించామంది. మండల స్థాయిలోనూ వైద్య పరీక్షలు చేస్తున్న రాష్ట్రంగా ఏపీ ప్రత్యేకతను చాటుకుంటోంది. గడిచిన 24 గంటల్లో ఏపీలో 62 కరోనా కేసులు నమోదయ్యాయి. ఒక్క కర్నూలులోనే అధిక స్థాయిలో 27 కేసులు నమోదవగా కృష్ణా 14, గుంటూరు 11, అనంతపురం 4, తూర్పు గోదావరి 2, నెల్లూరులో 1 కరోనా కేసులు వెలుగు చూశాయి. దీంతో ఆంధ్రప్రదేశ్‌లో కరోనా బాధితుల సంఖ్య 955కు చేరుకుంది. ఇందులో 781 యాక్టివ్ కరోనా కేసులుండగా, 145 మందిని డిశ్చార్జ్ చేశారు. కాగా ఇప్పటివరకు 261 కేసులతో కర్నూలు తొలిస్థానంలో ఉండగా 206 కేసులతో గుంటూరు రెండో స్థానంలో ఉంది. కృష్ణా 102, చిత్తూరు 73, నెల్లూరు 68, ప్రకాశం 53, కడప 51, అనంతపురం 46, పశ్చిమ గోదావరి 39, తూర్పు గోదావరి 34, విశాఖపట్నం 22 కేసులు నమోదయ్యాయి. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో ఒక్క కేసు కూడా నమోదవకపోవడంతో కరోనా ఫ్రీ జిల్లాలుగా కొనసాగుతున్నాయి.

భూములిచ్చిన రైతులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా... హరీశ్‌రావు

సిద్దిపేట, ఏప్రిల్ 24:ఆనాడు తెలంగాణ ప్రకటన వచ్చిన రోజు ఎంతో సంతోషంగా ఉందో...ఇప్పుడు కూడా అంతే సంతోషంగా ఉందని మంత్రి హరీశ్‌రావు అన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం అంటే దశాబ్దాలు కాదని మరోసారి సీఎం కేసీఆర్ నిరూపించారు. ప్రాజెక్టు నిర్మాణంలో కూలీల కృషి మరువలేం. సిద్ధిపేటకు గోదావరి జలాలు రావడం దశబ్దాల కల.. సీఎం కేసీఆర్ అవిశ్రాంతంగా శ్రమించి సిద్దిపేట వాసులు చిరకాల స్వప్నాన్ని నెరవేర్చారు. ప్రాజెక్టు నిర్మాణంలో శ్రమించిన అందరికీ కృతజ్ఞతలు. సమైక్యరాష్ట్రంలో సిద్దిపేట జిల్లాలో ఒక ఎకరానికి నీళ్లు రాలేదు. కాలమైతే తప్ప కడుపు నిండని పరిస్థితి ఉండే. లక్షలాది మంది మధ్య జరుపుకోవాల్సిన అపురూప ఘట్టాన్ని కరోనా వల్ల నిరాడంబరంగా జరుపుకుంటున్నాం.

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం మాదిరిగానే ఈ జల సాధన ఉద్యమం విజయవంతం అయింది. కేసీఆర్ కల సాకారమైంది.ఒక్క ఇల్లు కూడా ముంపుకు గురికాకుండా 3 టీఎంసీల నీటి సామర్థ్యంతో రంగనాయక సాగర్ ప్రాజెక్టు నిర్మించుకోవడం ఒక అరుదైన ఘట్టం. ఇది సీఎం కేసీఆర్, తెలంగాణ ప్రభుత్వ పనితీరుకు గొప్ప నిదర్శనం. భూములిచ్చి త్యాగాలు చేసిన రైతులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. మీ త్యాగాలు మరువలేనివి. త్యాగాలు చేసిన రైతుల పేర్లు సువర్ణాక్షరాలతో లికించబడి ఉంటుంది. రంగనాయక సాగర్ ప్రాజెక్టు తో సిద్దిపేట నియోజకవర్గంలో 71,516 ఎకరాలకు సాగునీరు అందుతుంది. చెరువులు, కుంటలు నిండుతాయని తెలిపారు.

రైతులకు కష్టం కలగకుండా గ్రామాల్లో ఏర్పాట్లు

ఊరూరా ధాన్యం కొనుగోళ్లు ఏర్పాటు చేశాం
మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి వెల్లడి

నిర్మల్,ఏప్రిల్24(ఆర్ఎన్ఎ): ప్రతి గ్రామంలో ధాన్యం కొనుగోల్లు ఏర్పాటు చేశామని, రైతులు ఓపిక వహించాలని రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. ధాన్యం కొనుగోళ్లకు విస్తృత ఏర్పాట్లు చేశామని అన్నారు. మామడ మండలం న్యూ సాంగ్వి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రతి గ్రామానికి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశాం. రైతులు బాధపడాల్సిన అవసరం లేదు.

కాస్తా ఓపికతో సామాజిక దూరం పాటిస్తూ ధాన్యం అమ్మకాలు పూర్తి చేసుకోవాలి. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కావాల్సిన ఏర్పాట్లను సిబ్బంది వెంటనే ఏర్పాటు చేయాలని తెలిపారు. విపత్కర సమయంలోనూ రైతులకు మేలు చేయాలని, వారికి అండగా నిలిచేందుకు సీఎం కేసీఆర్ నిర్ణయించారని మంత్రి అన్నారు. కష్టపడి పండించిన పంటను మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎవరికీ ఇబ్బంది లేకుండా, కరోనా వైరస్ వ్యాప్తి జరుగకుండా సీఎం కేసీఆర్ సూచనల మేరకు ధాన్యం కొనుగోళ్లకు జిల్లా పౌరసరఫరాల అధికారులు కృషి చేస్తున్నారు. పండించిన పంటనంతా అధికారులే కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. రైతు ఇంటి వద్దే కొనేందుకు ప్రణాళిక సిద్ధం చేసామన్నారు.

రైతులు పండించిన అన్ని రకాల ధాన్యాన్ని కొంటామని, ఎవరూ ఇబ్బందులకు గురికావొద్దని భరోసా ఇచ్చారు. లాక్‌డౌన్ నిబంధనలు, సామాజిక దూరం పాటిస్తూనే కొనుగోలు కేంద్రాల్లో సిబ్బందికి సహకరించాలని విన్నవించారు. సేకరించిన ధాన్యాన్ని సీఎంఆర్ కోసం తరలించేందుకు వాహనాల కొరత లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శశిధర్ రాజు, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు వెంకట్ రాంరెడ్డి, టీఆర్ఎస్ నాయకులు రాంకిషన్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ హరీష్ రావు, డీఆర్‌డీఏ పీడీ వెంకటేశ్వర్ రావు, ఏడీ వినయ్ బాబు, ఏఈవో నాగరాజు, జడ్పిటీసీ సోనియా రాథోడ్, సర్పంచ్ సుజాత శ్రీనివాస్ గౌడ్, రైతు సమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్ గంగా రెడ్డి, కన్వీనర్ చంద్రశేఖర్ గౌడ్,మండల నాయకులు లింగారెడ్డి, భాస్కర్ రావు, వికాస్ రెడ్డి, హనుమ గౌడ్, రాందాస్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పల్లెల సమగ్రాభివృద్ధికి తెలంగాణ నమూనా

పల్లె ప్రగతితో గ్రామాల రూపురేఖలు మార్చాం
పంచాయితీరాజ్ దినోత్సవం సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి

హైదరాబాద్,ఏప్రిల్24(ఆర్ఎన్ఎ): ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా మన దేశ గ్రామాలు స్వయం సమృద్ధంగా ఉన్నాయని గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. గ్రామాల అభివృద్ధితోనే దేశం అభివృద్ధి చెందుతుంది. దేశ నిర్మాణంలో గ్రామ పంచాయతీలు అత్యంత కీలకం. మన దేశ గ్రామాల నుంచే దేశ నిర్మాణం మొదలవుతున్నది. గ్రామాలను మరింతగా అభివృద్ధి పరిచే విధంగా మన సీఎం కెసిఆర్ అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... మహాత్మాగాంధీ చెప్పినట్లు దేశానికి గ్రామాలే పట్టుగొమ్మలు. గ్రామ పంచాయతీ వ్యవస్థను మరింత పటిష్ట పరుస్తున్నారు. గ్రామ పంచాయతీల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించారని గుర్తు చేశారు. గ్రామాలకు మరిన్ని నిధులు కేటాయిస్తున్నారు. పల్లె ప్రగతితో గ్రామాల స్వరూపాన్నే మార్చేశారు. ఇప్పుడు గ్రామాలు పరిశుభ్రంగా ఉంటున్నాయి. పచ్చదనం-పారిశుద్ధ్యం, మంచినీటి వసతులతో కళకలలాడుతు న్నాయి. పల్లె ప్రగతి కారణంగానే గ్రామాల్లో అంటువ్యాధులు, కరోనా వైరస్ లు ప్రబ లడం లేదు. వ్యవసాయం దండుగ అన్న గ్రామాల్లో ఇప్పుడు పండుగ వాతావరణం వెల్లి విరుస్తున్నది. పల్లెలు పాడి పంటలతో తులతూగుతున్నాయి. తగ్రామాలను సస్యశ్యామలం చేయడానికి చెరువులు, కుంటలను మరమ్మతులు చేయించారు. కాకతీయుల నాటి చెరువులు, కంటలు నీటితో నిండి ఉన్నాయి. పల్లెలకు కెసిఆర్ ద్వారానే పూర్వ వైభవం వచ్చింది. దేశానికి వెన్నెముక గ్రామాల్లోని రైతన్నల కోసం, రుణ మాఫీ, 24 గంటల విద్యుత్, విత్తనాలు, ఎరువులు, పంటల పెట్టుబడుల కోసం రైతు బంధు, వడ్డీ లేని రుణాలు సహా ఆ పంటల కొనుగోళ్ళ దాకా అనేక చర్యలు చేపట్టారు. గ్రామీణ వ్యవస్థని ఇంతగా అభివృద్ధి చేసిన ఘనత సిఎం కెసిఆర్ దే. సిఎం కెసిఆర్ నేతృత్వంలోనే తెలంగాణ గ్రామీణ వ్యవస్థ మరింతగా అభివృద్ధి చెందుతుంది. తెలంగాణ వస్తే ఏమొస్తదన్న వాళ్ళకి అభివృద్ధితో సమాధానమిచ్చిన సిఎం కెసిఆర్ ధన్యవాదాలు, మరోసారి తెలంగాణ ప్రజలకు పంచాయతీ రాజ్ దినోత్సవ శుభాకాంక్షలు అని అన్నారు.

కరోనా రహిత రాష్ట్రాల సంఖ్య తొమ్మిది

కట్టుదిట్టమైన చర్యలతో సాధ్యమయ్యింది

న్యూఢిల్లీ,ఏప్రిల్24(ఆర్ఎన్ఎ): దేశం నుంచి కరోనా వైరస్‌ను పారద్రోలడానికి ప్రభుత్వాలు చేస్తున్న పోరాటంలో విజయం సాధిస్తున్నాయి. ఇప్పటిక వరకు దేశంలో కరోనా రహిత రాష్ట్రాలు లేదా కేంద్ర పాలిత ప్రాంతాల సంఖ్య తొమ్మిదికి చేరింది. అరుణాచల్‌ప్రదేశ్, గోవా, మణిపూర్, నాగాలాండ్, సిక్కిం, డామన్ డయ్యూ, దాద్రానగర్ హవేలీ, లక్ష్యదీప్, త్రిపురను కరోనా రహిత రాష్ట్రాలుగా ఆయా ప్రభుత్వాలు ప్రకటించాయి. ఈ రాష్ట్రాలు లేదా కేంద్ర పాలిత ప్రాంతాల్లో కరోనా అనుమానితులు నెగెటివ్‌లుగా తేలారు. దీంతో ఇవన్నీ కరోనా రహిత ప్రాంతాలు గుర్తింపు పొందాయి. దేశంలో తొలి రెండు కరోనా రహిత రాష్ట్రాలుగా గోవా, మణిపూర్ నిలిచాయి. గోవాను కరోనా వైరస్ గ్రీన్ జోన్‌గా ప్రకటించాలని ఆ రాష్ట్ర ముఖ్య మంత్రి ప్రమోద్ సావత్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కరోనా రహిత తొమ్మిదో రాష్ట్రంగా త్రిపుర గుర్తింపు పొందింది. రాష్ట్రంలో సమోదైన రెండో కరోనా పేషెంట్ కూడా నెగెటివ్ అని తేలడంతో ఇప్పుడు రాష్ట్రంలో ఒక్క కరోనా కేసు కూడా లేదని, మాది కరోనా రహిత రాష్ట్రం అని త్రిపుర సీఎం బిప్లబ్ కుమార్ దేవ్ శుక్రవారం ప్రకటించారు. దేశంలో ఇప్పటివరకు 5,25,667 మంది నుంచి 5,41,789 నమూనాలు సేకరించగా, 23,502 నమూనాలు పాజిటివ్‌లుగా తేలారు. దేశంలో మొత్తం 23,077 కేసులు నమోదయ్యాయి. 4748 మంది డిశ్చార్జ్ కాగా, 718 మంది మరణించారు. గత 24 గంటల్లో 1684 కేసులు నమోదవగా, 37 మంది మరణించారు.

లండన్‌లో తెలంగాణ విద్యార్థులకు బాసటగా మాజీ ఎంపీ కవిత

హైదరాబాద్, ఏప్రిల్ 24: తెలంగాణ వాసులు ఏ దేశంలో ఉన్నా, వారి కష్టాల్లో బాసటగా నిలుస్తామంటూ మరోసారి నిరూపించింది తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత. లండన్ లోని తెలంగాణ విద్యార్థులకు అన్నీ తానై వ్యవహరించి కేవలం 10 గంటల్లోనే విద్యార్థులకు నిత్యావసరాలు అందేలా ఏర్పాట్లు చేశారు. మాంచెస్టర్ లోని యూనివర్సిటీ ఆఫ్ సెంట్రల్ లాంకషైర్ లో తెలంగాణ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు. విద్యార్థులు లండన్ లో ఉన్న తమ ఇబ్బందులను ట్విట్టర్ ద్వారా కవిత దృష్టికి తెచ్చారు. దీనిపై వెంటనే స్పందించిన లండన్‌లోని తెలంగాణ జాగృతి ప్రతినిధులకు సమాచారం అందించారు. కవిత దేశాల మేరకు తెలంగాణ జాగృతి నాయకులు మాంచెస్టర్ లోని విద్యార్థులకు నిత్యావసర సరుకులు అందజేసి వారికి భరోసా కల్పించారు. నిజామాబాద్ జిల్లా గడ్కోలే గ్రామానికి చెందిన చింతకుంట మహిపాల్ తో పాటు, ఆర్మూర్, కరీంనగర్, వరంగల్ మరియు హైదరాబాద్ కు చెందిన అరుగురు యువకులు లండన్ లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు. ఈ ఏడాది జనవరి లో మాంచెస్టర్ లోని యూనివర్సిటీ ఆఫ్ సెంట్రల్ లాంకషైర్ లో ఎంబీఏలో చేరారు. అయితే కరోనా వైరస్ బ్రిటన్ పై తీవ్ర ప్రభావాన్ని చూపింది. దీంతో అక్కడి ప్రభుత్వం పూర్తి స్థాయి లాక్ డౌన్ విధించింది. అయితే స్థానిక పౌరులకు అన్ని రకాల సహాయం అందించిన బ్రిటన్ ప్రభుత్వం విదేశీయులకు మాత్రం మొండి చేయి చూపింది.

దీంతో తెలంగాణ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. స్వదేశానికి రావాలని అనుకున్నా, విమాన సర్వీసులు రద్దవడంతో విద్యార్థుల కష్టాలు రెట్టింపు అయ్యాయి. అయితే విద్యార్థులు తమను ఆదుకోవాల్సిందిగా ట్విట్టర్ ద్వారా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవితకు విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల ఇబ్బందులను తెలుసుకున్న కవిత, విద్యార్థులకు ఆదుకోవాలని నిర్ణయించారు. కవిత ఆదేశాల మేరకు , తెలంగాణ జాగృతి యూకే అధ్యక్షులు సుమన్ బల్మూరి మాంచెస్టర్ లోని విద్యార్థులతో వెంటనే సంప్రదించారు.. వాటికి 3 నెలల పాటు సరిపోయే నిత్యావసర సరుకులు అందజేశారు. కరోనాతో ప్రపంచమంతా స్తంభించినా, విద్యార్థుల కష్టాలను చూసి చలించిన కవిత అన్నీ తానై వ్యవహరించి, కేవలం 10 గంటల్లోనే లండన్ లో ఉన్న విద్యార్థులకు నిత్యావసర సరుకులు అందేలా చూసిన ందుకు విషయం తెలుసుకున్న విద్యార్థుల కుటుంబ సభ్యులు కవితకు కృతజ్ఞతలు తెలిపారు.

సానుకూల ఫలితాలిస్తున్న ప్లాస్మా థెరపీ

**వీటిని పెద్దమొత